రామ్‌రాజ్ కాటన్
పంచెలు • చొక్కాలు • బనియన్లు

సంపుటి 7 • సంచిక 4 • జూలై 2024 • వెల: ₹18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు



# ఆశ

## ప్రత్యేక సంచిక



LINEN PARK®

SHIRTS • TROUSERS • FABRICS

By

RAMRAJ©

# Breeze Through Summer in Style

Beat the heat in style with the lightweight & breathable Linen Park, pure linen shirts from Ramraj.



SCAN QR CODE FOR STORE LOCATION



Available at Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in

రామ్‌రాజ్
కాటన్
పంచెలు • చొక్కాలు • బనియన్లు

## ఆశలు ఏవిధంగా ఉండాలి ?
## వేటికోసం మనం ఆశించాలి ?
## ఏ యే ఆశలను వదిలేయాలి ?
## అన్నింటికీ దారి చూపించే



# ఆశ

### ప్రత్యేక సంచిక

**అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా భావిస్తున్నాము.**

# గౌరవనీయులకు...

**నమస్కారం.**

'ఆశ లేని మనస్సు, శబ్దం లేని సముద్రం ఈ ప్రపంచంలో లేవు' అంటూ మన పూర్వీకులు అనుభవపూర్వకంగా తెలుసుకున్న నిజం. జీవిత పర్యంతం చిన్నవిగా, పెద్దవిగా ఆశలు తిరుగాడుతూనే ఉంటుంటాయి. సముద్రం ఒడ్డున నిలబడి, కాళ్ళు తడుపుకుంటూ ఆనందిస్తోన్నంతసేపు అలల వలన ఎటువంటి సమస్యలు ఉండవు. మన అర్హతను తెలుసుకుని, అవసరాన్ని గ్రహించి, నిరంతర కృషి, ప్రయత్నాలతో నెరవేర్చుకుంటుండే ఆశలే మన జీవితాన్ని అందంగా మార్చేస్తుంటాయి. అదేసమయంలో పెద్ద పెద్ద అలలలో మునిగిపోకుండా ఉండటం, పేరాశల వలలో చిక్కుకుపోకుండా జాగ్రత్తపడటమనేది అత్యంతావశ్యకం.

స్వార్థంతో కూడిన ఆశలను గురించి ఒక హాస్యభరితమైన కథ ఉంది. ఒక సంస్థలో పని చేస్తుండే కార్యనిర్వాహకుడు, తనిఖీదారుడు (సూపర్‌వైజర్), విక్రయప్రతినిధి అంటూ ముగ్గురూ ఒకచోట కూర్చుని భోజనం చేయడం ప్రారంభించారు. ''ఎన్ని దుకాణాల మెట్లను ఎక్కి, దిగినప్పటికీ పెద్ద ఆజ్ఞాపత్రమే (ఆర్డర్) దొరకలేదు''అంటూ విరక్తి భావనతో చెప్పాడు విక్రయప్రతినిధి. ''ఇక్కడ ఏ ఒక్కరూ సరిగ్గా పనులను చేయడం లేదు. ఎందుకు సరిగ్గా పనులను చేయడంలేదని అడిగితే, వేయిన్నొక్క కారణాలను చెబుతున్నారు. చేయగలిగేందుకు ఒక కారణాన్ని కూడ చెప్పడం లేదు''అంటూ గొణిగాడు తనిఖీదారుడు. ''పనులను చేయడమే తెలియని మిమ్మల్ని పెట్టుకుని నేనేం చేయగలను?''అంటూ కార్యనిర్వాహకుడు ఆ ఇద్దరినీ పట్టిపీడించాడు.

విరక్తి భావనలతో వీరు మాట్లాడుతున్నప్పుడు, అకస్మాత్తుగా ఒక దెయ్యం వాళ్ళముందు ప్రత్యక్షమయ్యింది. ''ఎందుకు ఇంతగా కష్టపడుతూ జీవిస్తున్నారు? మీ ఆశలను గురించి చెప్పండి. వెంటనే నేను ఆ యా ఆశల్ని నెరవేరుస్తాను. అయితే మనిషికొక ఆశ మాత్రమే'' అని చెప్పింది. దెయ్యాన్ని చూడగానే, ''నువ్వెలాగ మా కార్యాలయంలోకి అనుమతి లేకుండా వచ్చావు? కాపలామనిషి నిద్రపోతున్నాడా?'' అంటూ అరిచాడు కార్యనిర్వాహకుడు. ''అతను లండన్ నగరాన్ని చూడాలని ఆశపడ్డాడు. నేనూ, తనను లండన్‌కు పంపించాను'' అంటూ దెయ్యం చెప్పగానే, ఆ ముగ్గురూ నోరెళ్లబెట్టారు.

ఆ విభ్రాంతి నుంచి తనిఖీదారుడే ముందుగా బయటపడ్డాడు. ''ఆశలను నెరవేర్చుతోన్న దెయ్యం సార్‌ని, మనము కూడ అడిగి చూద్దాం''అని చెప్పిన అతను, తన ఆశను వ్యక్తీకరించాడు. ''ఇక్కడ ఎండలేమో సెగలు కక్కుతున్నాయి. నేను అమెరికాకు వెళ్ళాలి. నయాగరా జలపాతం ముందు ఆనందంగా గడపాలి''అంటూ అతను అడగ్గానే, వెనువెంటనే అతడిని నయాగరా జలపాతం ముందు నిలబెట్టింది దెయ్యం. ఆ తరువాత విక్రయప్రతినిధి, ''నాకు ఈ పనిని చేయడం విసుగ్గా అనిపిస్తోంది. నేను మాలి ద్వీపంలోనున్న ఒక రాజభవనంలో నివసించాలి. అక్కడ నాకు తగిన సేవలను చేసేందుకు పనిమనుషులు కావాలి''అని అడిగాడు. అతను అడిగినట్లుగానే జరిగింది.

ఆ తదనంతరం కార్యనిర్వాహకుడు తన ఆశను వ్యక్తీకరించాడు. అందరూ మాయమైపోవడాన్ని చూసి విపరీతమైన కోపముతోనున్న అతను, ''వచ్చేవారం నిర్వాహక సంచాలకునితో (మేనేజింగ్ డైరెక్టర్) సమావేశం ఉంది. ఈవిధంగా వీళ్ళిద్దరూ ఉల్లాసంగా ఊరులు తిరగడానికి వెళితే, ఇక్కడ పనులను ఎవరు చేస్తారు? నా ప్రశాంతత కనుమరుగైపోతుంది. వాళ్ళిద్దరు మాత్రమే కాదు, ఆ కాపలాదారుడు కూడ వెనువెంటనే ఇక్కడ ఉండాలి''అంటూ తన కోరికను వెల్లడించాడు. అతని కోరికను విని ఆశ్చర్యంతో నోరు తెరిచిన దెయ్యం, అతని కోరికను నెరవేర్చి మాయమైపోయింది. 'ఆ ముగ్గురూ ఎప్పటిలాగానే కార్యాలయంలో ఉన్నారు'అంటూ కథ ముగుస్తుంది.

హాస్యభరితంగా చెబుతుండే కథ ఇది. అయితే ఇందులో అందరూ తమ యొక్క స్వార్థపూరితమైన ఆశలను మాత్రమే వ్యక్తీకరించారు. కనీసం, తమ కుటుంబ సభ్యులను గురించి కూడ ఆలోచించలేదు. ఆశలు లేకుండా మనిషి జీవించలేడని చెప్పినప్పటికీ, సదరు ఆశ స్వార్థచింతనతో ఉండకూడదు. అన్ని భావోద్వేగాలలో మంచి, చెడు కలగలిసే ఉంటుంటాయి. మానవ జీవితం నుంచి విడదీయలేని భావోద్వేగం ఆశ. 'ఆశించిన పదార్థాన్ని తినలేకపోతున్నాను...ఆశించిన దుస్తులను ధరించలేకపోతున్నాను...ఆశించిన జీవితం లభించడం లేదు'అంటూ నెరవేరని ఆశలతో కూడిన ఏమరుపాటు, పలువురిని జీవితపర్యంతము నీడలాగ వెంటాడుతూనే వుంటుంది. 'ఆశలనేవి లేకుండా జీవించండి'అనే బోధనలు జీవితానికి ఏమాత్రం పొంతన లేనివి. సర్వసంగపరిత్యాగం చేసిన యోగిలాగ అందరూ మారిపోవడం లేదు. అది అవసరం లేదు. మానవజీవితం ఆశల ద్వారానే కొనసాగుతుంటుంది.



కొన్నివేలమంది చేనేత కార్మికులు చక్కగా భోంచేసి, మంచి దుస్తులను ధరించి, ప్రాథమిక అవసరాలను పొందుతూ, సంతోషంగా జీవించాలనేది నా ఆశ. ఆ



ఆశే రామ్‌రాజ్ కాటన్ సంస్థను ప్రారంభించేవిధంగా ప్రోత్సహించింది. నన్ను నిరంతర కృషి చేసేవిధంగా ముందుకు నడిపించింది. వ్యాపారాన్ని చక్కగా చేసేందుకు ప్రక్కబలంగా ఉంది. కొన్నివేలమంది రామ్‌రాజ్ కార్మికుల జీవనాధారం మరింత ఉన్నతంగా ఉండాలనే నా ఆశ, నాచేత నిరంతర కృషిని చేయిస్తోంది. రామ్‌రాజ్ కాటన్ ఉత్పత్తులను కొంటున్నవాడకందారులు ఆత్మతృప్తితో దీవించాలనే ఆశ, వ్యాపారాన్ని చక్కగా, ఋజువర్తనతో చేసేవిధంగా ప్రోత్సహిస్తోంది. సామాజిక అభివృద్ధికి సాయపడాలనే ఆశ, విశ్రాంతి సమయాన్ని సామాజిక పురోభివృద్ధికి చెందిన పనులలో పాలుపంచుకోవాలనే ఆసక్తిని ప్రేరేపిస్తోంది. ఈవిధంగా నేను ఋజుమార్గంలో చక్కగా పయనించేందుకు ఇటువంటి ఆశావహమైన ఆశలే ప్రధాన కారణం.

అలా కాకుండా 'ఏవిధంగానైనా గొప్ప ధనవంతునిగా మారిపోవాలి' అనే ఆశ, స్వార్థంతోనున్న మార్గములో తీసుకెళుతుంటుంది. నిరంతర అభివృద్ధి ఉండదు. కొంతకాలం పాటు సంతోషంగా అనిపించవచ్చు. మానసిక తృప్తి, స్థిరమైన సంతోషం ఖచ్చితంగా లభించేది కాదు. ఎదుటివారి అభివృద్ధి పట్ల శ్రద్ధను చూపిస్తున్నప్పుడు, నా అభివృద్ధి చక్కగా ఉంటోంది. నా కుటుంబం సంతోషానందాలతో ఉంటోంది. వ్యాపారం చక్కగా జరుగుతోంది. ఇదే విజయ రహస్యం.

మానవజీవితంలో ఆశ అనేది వదిలేయలేని ఒక విషయం. ఆశను సరైనవిధంగా ఎదుర్కొనేందుకే మన మనస్సుకు శిక్షణ అవసరమవుతోంది. 'తనను తెలుసుకునే' ఆధ్యాత్మిక మార్గం ద్వారా ఆశలను ఆశావహమైన భావోద్వేగాలుగా మార్చేందుకు కుదురుతుంది. స్వార్థచింతనతో ఉండిపోకుండా మన చుట్టూవున్నవారి యోగక్షేమాలను గురించి ఆలోచిస్తూ, మన ఆశలను రూపుదిద్దుకుంటే చాలు.

'నేను మాత్రం చక్కగా జీవిస్తే చాలు' అంటూ ఆశించకుండా, 'మన చుట్టూవున్న వాళ్ళందరూ చక్కగా జీవించాలి' అని ఆలోచించడం మొదలుపెడితే, మనం ఇతరులకు సాయపడటమనేది జరుగుతుంటుంది. జీవితంలో స్వార్థచింతనను మరచిపోయి, తోటివారి క్షేమాన్ని కోరుకునే పరిపక్వతను పొందేందుకు పూజ్యశ్రీ వేదాద్రి మహర్షిగారి ఆధ్యాత్మిక శిక్షణలు మార్గదర్శకాలుగా ఉంటున్నాయి. ఆధ్యాత్మిక అన్వేషణ చక్కగా ఉన్నట్లయితే, ఆశలకు బానిసగా మారిపోకుండా, చక్కగా కార్యనిర్వహణ చేసేందుకు కుదురుతుంది. ఆశలను ఆశావహ భావోద్వేగాలుగా మార్చుకునేందుకు తగిన పద్ధతులను సూచిస్తోంది ఈనెల 'తేటతెలుపు' పత్రిక. ఖచ్చితంగా ఈ సమాచారం మీకు ఉపయుక్తంగా ఉంటుందని నమ్ముతున్నాను.

గురుకృప

**మీ క్షేమాన్ని కోరుకుంటూ,**

**కె.ఆర్. నాగరాజన్**

**వ్యవస్థాపకులు – రామ్‌రాజ్ కాటన్**



# ఏవిధంగా ఆశపడుతూ ఉండాలి?

ఒక మఠం దేశవ్యాప్తంగా చాలా గుడులను నిర్వహిస్తూ వస్తోంది. ఆ మఠం నిర్వహణలో కొండపై ఒక గ్రామంలోనున్న ఆలయములో ఒకతను పూజలు చేయసాగాడు. ఆ మఠానికి అధ్యక్షునిగా ఉన్న సాధువుకు ఒకరోజు ఒకతను ఉత్తరాన్ని వ్రాసాడు. 'మా కొండ ప్రాంతపు గుడిలో ఎక్కువ పనులను చేయవలసి ఉంది. ప్రస్తుతం భక్తులు అధికసంఖ్యలో వస్తున్నారు. కాబట్టి, నాతో కలసి పనులను చేసేందుకు ఒక శిష్యుణ్ణి ఇక్కడకు పంపించగలరు'అంటూ ఆ ఉత్తరములో వ్రాయబడింది.

ఆ సాధువు, తన శిష్యులముందు ఉత్తరములోని విషయాలను బిగ్గరగా చదివాడు. తదనంతరం, ''మీలో ఐదుగురిని ఎంపికచేసి అక్కడకు పంపించబోతున్నాను'' అని చెప్పాడు. ''ఆయన ఒకరినే పంపించమని కదా అడుగుతున్నారు. మీరు ఎందుకు ఐదుగురిని పంపించాలనుకుంటున్నారు?'' అంటూ ఒకశిష్యుడు సందిగ్ధతతో ప్రశ్నించాడు. ''ఆ గుడి చాలా దూరంలో ఉంది. మార్గమధ్యంలో ఆశతో, దిశ తిరిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. నేను ఐదుగురిని పంపించినప్పటికీ, ఒక్కరైనా అక్కడకు చేరుకుంటారనే విషయంలో సందేహమే'' అంటూ వివరించాడు ఆ సాధువు. శిష్యులందరూ ఆయన మూర్ఖత్వంతో ఆలోచిస్తున్నాడని నవ్వుకున్నారు.

మరుసటిరోజు ఐదుగురు శిష్యులు పయనాన్ని మొదలుపెట్టారు. రెండురోజుల పయనం తదనంతరం ఒక గ్రామాన్ని చేరుకున్నారు. వాళ్ళను చూసిన ఆ గ్రామపెద్ద ''మా ఊరు గుడిలో పూజలు చేసే వ్యక్తి నిన్న చనిపోయాడు. మీలో ఎవరైనా ఆ పూజలను చేయగలరా? ఉండేందుకు ఇంటితోపాటు, మంచి జీతాన్ని అందిస్తాము'' అని చెప్పాడు. అన్ని సౌకర్యాలతోనున్న ఆ ఊరును చూడగానే ఒక శిష్యుని మనస్సులో ఆశ తలెత్తింది. ''ఇది కూడ పూజలు చేసే పనే కదా? నేను ఇక్కడే ఉండి పూజలు చేస్తాను'' అంటూ అక్కడే ఉండిపోయాడు. మిగతా నలుగురు ముందుకు సాగారు.

కొన్ని రోజులలో ఇంకొక దేశంలోకి ప్రవేశించారు. అటువైపుకు వేటాడేందుకు వచ్చిన ఆ దేశపు మహారాజు ఈ నలుగురిని చూశాడు. వారిలో అందంగా, బలంగానున్న ఒక శిష్యుని దగ్గరకు వచ్చి, ''నా కూతురుకి తగిన ఒక మంచి వరుని కోసం వెదుకుతున్నాను. నువ్వు మా అమ్మాయికి తగినవాడివే. నాకు ఒకే ఒక కూతురు. తనను నువ్వు పెళ్లి చేసుకుంటే, భవిష్యత్తులో ఈ దేశానికే రాజుగా మారిపోతావు'' అని చెప్పాడు. ఇంతకంటే అదృష్టం వేరెవరికైనా దొరుకుతుందా? అతను ఆశతో సమ్మతించి, ఆ రాజుతోపాటు వెళ్ళిపోయాడు.

మిగతా ముగ్గురు శిష్యులు తమ పయనాన్ని కొనసాగించారు. ఒక గ్రామాన్ని దాటుకుంటూ వెళ్తున్నప్పుడు వారికి విపరీతమైన ఆకలి. అలసటతో నడుచుకుంటూ వెళ్తోన్న ఆ ముగ్గురిని చూసిన ఆ ఊరుకి చెందిన వ్యాపారి, వీరి యొక్క పయనాన్ని గురించి అడిగి తెలుసుకుని విందుభోజనంతో ఉపచరించాడు. ఒక పెద్ద రాజభవనంలాగ ఉన్న ఇంట్లో అతను, అతని భార్య మాత్రమే ఉన్నారు. వాళ్ళిద్దరూ శోకంగా ఉండటాన్ని చూసిన శిష్యులు విషయమేమిటని అడిగారు. ''దేశమంతటా వ్యాపారాన్ని చేసి, ఎంతో సంపదను ప్రోగుచేశాను. ఈ వ్యాపారాన్ని చూసు



కునేందుకు, మమ్మల్ని చక్కగా చూసుకునేందుకు వారసులు లేరు. మీ గురువు, మీకు మంచి చదువుతోపాటు మంచి పద్ధతులను కూడ నేర్పించివుంటాడు. మీలో ఒకరు నా దత్తపుత్రునిగా ఉండేందుకు సమ్మతించినట్లయితే, నేను దత్తత తీసుకోవడానికి సిద్ధముగా ఉన్నాను'' అని చెప్పాడు సదరు వ్యాపారి. వెంటనే ఆ ముగ్గురిలో ఒక శిష్యుడు లేచి నిలబడి, ''నేను సమ్మతిస్తున్నాను''అని చెప్పి, సదరు వ్యాపారి దంపతుల కాళ్ళపై పడి మ్రొక్కాడు. వెంటనే సంతోషానందాలతో అతడిని కౌగిలించుకున్న వ్యాపారి, అతడిని తన కుమారునిగా దత్తత తీసుకున్నాడు.

అక్కడ్నుంచి మిగతా ఇద్దరూ మౌనంగా ముందుకు కదిలారు. మార్గమధ్యంలో దట్టమైన అడవిని దాటుకుని వెళ్ళాలి. అదే సమయంలో వాన కూడ కురవడం మొదలయ్యింది. దారి సరిగ్గా తెలియక పోవడంతో నానా తిప్పలు పడ్డారు. వారు అడవి నుంచి బయట పడిన సమయం, సూర్యాస్తమయం. 'దారి తప్పి నడుచుకుంటూ వచ్చామా?'అనే సందేహం వాళ్ళను పీడించింది. బాగా చీకటి పడేంతలోపు భద్రతతో కూడిన చోటుకు చేరుకోవాలని భావించారు. చాలాదూరంలో ఒక చిన్న చుక్కలాగ వెలుగు కనిపించింది. తప్పకుండా అక్కడ ఎవరో ఒకరు ఉంటారని భావించి, వేగంగా అటు వైపుకు నడిచారు.

ఓ పది, పన్నెండు ఇళ్లు మాత్రమేవున్న చాలా చిన్న గ్రామం అది. అక్కడ ఒక భవనంలోనుంచి కనబడిన కాంతినే వారు చూడటం జరిగింది. ఆ ఇంట్లో బస చేసేందుకు అనుమతిని అడుగుదామనుకుంటూ తలుపును తట్టారు. వెంటనే ఓ అందమైన యువతి తలుపును తెరిచింది. ''ఊర్లోని వాళ్ళందరూ ఓ పెళ్ళికి వెళ్ళారు. మా తల్లిదండ్రులు కూడ వెళ్ళారు. వారు తిరిగి వచ్చేందుకు రెండురోజుల సమయం పడుతుంది. నేను ఒంటరిగా ఎలా ఉండగలననుకుంటూ ఆ దేవుడిని ప్రార్థించాను. ఆయనే మిమ్మల్ని ఇక్కడకు పంపించాడు'' అంటూ వాళ్ళకు భోజనం వడ్డించింది. ఆ ఇంటి బయటనున్న అరుగుపై నిద్రపోయేందుకు తగిన ఏర్పాట్లను చేసుకున్నారు. ఆ అమ్మాయితో మాట్లాడుతున్నప్పుడు, ఒక శిష్యుడు ఆమెపై ప్రేమను పెంచుకున్నాడు. ఆ యువతి కూడ అతనితో ఆశగా మాట్లాడింది. చక్కగా పరిచర్యలు చేసింది.

మరుసటిరోజు ఉదయాన్నే ఆ శిష్యుడు పయనాన్ని కొనసాగించేందుకు ఇష్టపడలేదు. ''ఈ అమ్మాయిని అభద్రత పరిస్థితుల మధ్య వదిలేసి వెళ్ళేందుకు నాకు మనస్కరించడం లేదు. నేను రావడం లేదు. నువ్వెళ్ళు''అంటూ ఇంకొక శిష్యునితో చెప్పాడు. చివరకు ఆ ఒక్క శిష్యుడే కొండపైనున్న గుడికి చేరుకున్నాడు. ఆశలు సంచలనాలను కలిగిస్తూ, దిశను త్రిప్పుతుంటాయని ఆ సాధువు గణించిన విషయం నూటికి నూరుశాతం నిజమయ్యింది.

'జీవితములో దేనినైనా పొందేందుకు ఆశించండి. అప్పుడే ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కుదురుతుంది'అంటూ ఈ సమాజం మనకు చెబుతూ పెంచుతోంది. జంతువులకు ఆశలంటూ ఉండవు. ప్రతి రోజూ ఎప్పటిలాగానే ఒక జీవితాన్ని జీవించి, దొరికినది తింటూ రోజులు గడుపుతుంటాయి. మనుషులు ఆవిధంగా కాకుండా తమ జీవితాలను సులభంగా, ఆనందంగా మార్చుకునేందుకు పలువిధాలైన పరికరాలను, కాలక్షేపాలను కనిపెట్టారు. మన నాగరికత, వైజ్ఞానిక ప్రగతి ఆశల వలననే అభివృద్ధి చెందుతున్నాయి.

'భవిష్యత్తులో నాకు ఈవిధంగా జరగాలి' అంటూ ఏదో ఒక విషయాన్ని ఎదురుచూడటమే మన ఆశగా ఉంటోంది. అది జరిగితేనే సంతోషం లభిస్తుందని అనుకుంటుంటాం. అలాంటి ఎదురుచూపులతో వర్తమాన కాలములోని సంతోషానందాలను కోల్పోతున్నారు కొందరు. ఆశలే మనకు బలమైన భవిష్యత్తును అందిస్తున్నాయి. మన కలలు నిజమయ్యేవిధంగా ప్రోత్సహిస్తున్నాయి. అయినప్పటికీ, ఆ ఎదురుచూపులతో వర్తమాన కాలములోని సంతోషానందాలను ఎట్టి పరిస్థితులలో కోల్పోకూడదు.

ఈ క్షణాన్ని అనుభవిస్తూ జీవించడమే జీవితం. మన చుట్టూ వున్న వృక్షాలపచ్చదనం, పువ్వులసువాసనలు, పక్షులకిలకిలారావాలు, నీలాకాశము యొక్క అందచందాలు, చిన్నారుల స్వచ్ఛమైన చిరునవ్వులు అంటూ అన్నింటినీ ఆస్వాదిస్తూ జీవించుదాము. నిరంతర సంతోషానందాలు కావాలనుకుని ఆశించుదాము. ●





## ఆశల నుంచి తప్పుకోవాలా?

**సం**తోషానందాలతో ఉంటుండే సమయంలో, ఆ సంతోషానందాలు అలాగే కొనసాగుతుండాలని ఆశపడుతుంటాము. సదరు సంతోషానందాలు మాయమైపోయి కష్టాలకు సంబంధించిన వ్యథలు, సమస్యలకు చెందిన వేదనలు మనలను పట్టిపీడిస్తాయేమోనని భయపడుతుంటాము. ఆ భయం నుంచే మన ఆశ పుడుతుంటుంది. మానవజాతి భాషలను కనిపెట్టి, మాట్లాడటాన్ని మొదలుపెట్టేందుకు ముందుగానే, వారిలో భావోద్వేగాలు ఉన్నాయి. ఆ భావోద్వేగాల నుంచే ఆశలు మొదలయ్యాయి. భావోద్వేగాలను చక్కగా నిర్వహించినట్లయితే, మన ఆశలను క్రమబద్ధీకరించుకోవచ్చు.

ఉదాహరణకు, ఒక ఇంటిని చూస్తున్నాము. ఆ ఇల్లు చాలా ఆకర్షణీయంగా ఉంది. ఆ ఇల్లు మనకు సొంతమైతే ఎంత బాగుంటుందనే ఆశ తలెత్తుతుంటుంది. సదరు ఆశను మనం బాగా పరిశీలించాలి. ఆ ఇంటిని వారు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారా? మనం ఆ ఇంటిని కొనగలిగే ఆర్థికస్థితిని కలిగివున్నామా? వాళ్ళు చెప్పే ధర న్యాయమైనదేనా? ఆ ఇల్లు మన కుటుంబానికి తగినవిధంగా ఉన్నదా? పిల్లల పాఠశాల మరియు కళాశాలకు మరియు కార్యాలయాన్ని చేరుకునేందుకు తగినంత దూరంలో ఉన్నదా? ఈవిధంగా అన్నింటినీ పరిశీలించి, ఆ తదనంతర స్థితికి చేరుకోవాలి. అన్నీ సరిగ్గా ఉన్నట్లయితే, రంగంలోకి దిగాలి. దీనిని సరిగ్గా చేసినట్లయితే విరక్తి భావన ఉండదు. నెరవేరని ఆశగా ఉండిపోదు.

ఆశలను పూర్తిగా వదిలేసుకోవలసిన అవసరం లేదు. కానీ, పేరాశలను వదిలేయాలి. ఆవిధంగా చేసినప్పుడు ప్రశాంతమైన సంతోషానందాలతో కూడిన జీవితం మనకు లభిస్తుంటుంది.

---

## భాండాగారాన్ని తెరచి చూడండి!

**ఒ**క జెన్ సన్యాసి దగ్గరకు ఓ యువకుడు వచ్చాడు. ''నాకు మంచి ఉద్యోగం, అందమైన భార్య, తీయనైన కుటుంబం అంటూ అన్నీ లభించాలని ఆశపడుతున్నాను. అందుకు తగిన మార్గాన్ని చెప్పండి''అంటూ వేడుకున్నాడు. అప్పుడు జెన్ సన్యాసి, ''వీటన్నింటినీ పొందేందుకు నువ్వు ఏం చేశావు?''అని ప్రశ్నించాడు. అందుకు ఆ యువకుడు, ''అన్నింటినీ వెదుకుతూనే వున్నాను''అని చెప్పాడు. ''నీలో వెదికావా?''అని ప్రశ్నించాడు జెన్ సన్యాసి. ఆ యువకుడు ఆశ్చర్యంతో నోరు తెరిచాడు.



''నీ మనస్సనేది ఒక భాండాగారం. దానిని నువ్వు తెరిచి చూడు. అనుకున్నవన్నీ పొందేందుకు తగిన ఆశ అందులో దీపంలాగ వెలుగుతూ ఉంటుంది. అది అందిస్తుండే వెలుగులో, ఋజుమార్గంలో ముందుకు సాగుతూ, ఏ లక్ష్యాన్ని అయినా అందుకోవచ్చు''అంటూ వివరించాడు జెన్ సన్యాసి.

మనస్సు అనే భాండాగారాన్ని తెరచి చూడండి. మీరు ఆశపడేవాటిని సాధించేందుకు తగిన మార్గం దొరుకుతుంటుంది.

---

## ఆశలు పెరుగుతుంటాయి!



**ఆ**శలు అనేవి మీ యొక్క నీడల వంటివి. సాయంత్రంపూట బాగా పొడవుగా కనిపిస్తుండే మీ నీడ యొక్క తలను తాకాలనుకుంటూ మీరు ఎంత వేగంగా పరుగులు పెట్టినప్పటికీ, మీ నీడ యొక్క తల కూడ అదే వేగముతో ముందుకు పరుగులు పెడుతుంటుంది. బండిని లాగుతోన్న గుఱ్ఱంతో వేగంగా పరుగులు పెట్టించాలనుకుంటూ, ఒక కర్రకు కేరట్‌ను కట్టి, దాని తలకు ముందు వ్రేలాడదీస్తుంటాడు గుఱ్ఱపుబండికి సొంతదారుడు. కేరట్‌ను తినాలనే ఆశతో ఆ గుఱ్ఱం వేగంగా పరుగులు పెడుతుంటుంది. అది పరుగులు పెడుతోన్న వేగంతో కేరట్ కూడ ముందుకు వెళుతుంటుందనే విషయం ఆ గుఱ్ఱానికి తెలియదు. ఆశలు ఈవిధంగానే మనలను ఈడ్చుకెళుతుంటాయి.

ఆశలలో ఒకటి నెరవేరగానే, ఇంకా చాలా ఆశలు అక్కడ మొలకెత్తుతుంటాయి. చిల్లులున్న పాత్రలో నీటిని పడుతున్నట్లయితే, ఎట్టి పరిస్థితులలో ఆ పాత్ర నిండదు. మన ఆశలు కూడ ఎప్పటికీ తగ్గిపోవడం లేదు. ఆశలు మనలను విజయపథంవైపుకు నడిపిస్తుంటాయి. దారుణమైన చీకట్లోకి నెట్టివేస్తుంటాయి. ఎటువంటి ఆశలు మన మనస్సులో ఉన్నాయనేదానిని అనుసరించి ఆ యా ఫలితాలు ఉంటుంటాయి.



## పాజిటివ్ ఆశలు!

**ఆ**శలు మన అదుపులో ఉంటున్నాయా, లేక ఆశల యొక్క అదుపాజ్ఞలలో మనము చిక్కుకుని పోయామా అనే విషయాన్ని అనుసరించే మన భవిష్యత్ కాలము ఉంటుంటుంది. ఒక లక్ష్యము దిశగా మనలను ముందుకు నడిపిస్తుండే మార్గదర్శి ఆశే. తప్పుడు మార్గదర్శి సాయంతో పయనిస్తే, మన మార్గం దిశ తప్పుతుంటుంది. పాజిటివ్ ఆలోచనలతో మన పురోభివృద్ధిని కూడ అంది స్తుండే ఆశలే మనలను మెరుగుపరుస్తుంటాయి. నిరాశా వహమైన ఆలోచనలను నాటి, కష్టనష్టాలు ఎదురు పడేవిధంగా చేస్తుండే ఆశలు, ఒకరి జీవితాన్నే ధ్వంసం చేస్తుంటాయి. కాబట్టి ఎప్పుడూ పాజి టివ్ ఆలోచనలతో ఉంటుండాలి.



## కేవలం ఆశ మాత్రం సరిపోతుందా?

**జీ**వితంలో అభివృద్ధిని పొందేందుకు, అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కేవలం ఆశ మాత్రమే సరిపోతుందా? ఒక ఉదాహరణతో దీనిని పరిశీలించుదాం. ఒక కార్యాలయంలో దిగువస్థాయి పనులను చేస్తున్నాడు ఒకతను. ఒక్కొక్క సంవత్సరంలో పదోన్నతులను పొందుతూ, త్వరగా ఆ సంస్థకు కార్యనిర్వాహకునిగా పదవీబాధ్యతలను స్వీకరించాలని ఆశించాడు. కార్యనిర్వాహకుని గదిలోనున్న సౌకర్యవంతమైన కుర్చీలో కూర్చుని, అందరికీ ఉత్తర్వులను జారీచేస్తున్నట్లుగా కల కన్నాడు.

ఈవిధంగా భవిష్యత్తును గురించి కలలను కనినంత మాత్రాన అతను అభివృద్ధి చెందగలడా? ఖచ్చితముగా కుదరదు. భవిష్యత్తును గురించిన కలలు లాగానే, వర్తమానకాలములో మనం ఏమి చేస్తున్నామనేది ముఖ్యాతిముఖ్యం. భవిష్యత్తులో అతను కార్యనిర్వాహకునిగా ఎదగాలంటే, వర్తమానకాలములో అతను, తన పనులను అత్యుత్తమంగా చేయాలి. సరైన సమయానికి కార్యాలయానికి చేరుకోవడం, పను లను చక్కబెట్టడం, తన పనులను అంకితభావంతో చేయడం, సంస్థకు విశ్వాసపాత్రునిగా ఉండటం, ఉన్నత పదవులకు తను అర్హుడననే విషయాన్ని తన ప్రతిభాపాటవాల ద్వారా నిరూపించడంలో తను శ్రద్ధను చూపించినట్లయితే, అతని పురోగతికి ఎటువంటి అడ్డంకి ఉండదు. కేవలం భవిష్యత్తును గురించిన కల, ఆశ మాత్రమే విజయాన్ని అందించవు. ●

ఆశ ఒకరి మనస్సులో ప్రారంభమవుతుంటుంది. సదరు ఆశ తప్పుగా ఉన్నట్లయితే, మెదడు హెచ్చరిస్తుంది. సరిగ్గా ఉన్నట్లయితే మెదడు దానికి మార్గనిర్దేశకత్వం చేస్తుంటుంది. మనస్సు, మెదడుకు ఏమాత్రం తేడాలు లేనివిధంగా ఆశలను రూపొందించుకున్నట్లయితే, జీవితం ఆనందమయంగా ఉంటుంది.

మనస్సు యొక్క స్థాయిని అనుసరించే, ఆశ యొక్క స్థాయి కూడ ఉంటుంటుంది. బలహీనంగా ఉంటుండే మనస్సులు, దారుణమైన విషయాల కోసమే ఆశపడుతూ ఉంటాయి. బలమైన మనస్సే, మహత్తరమైన సాధనల కోసం ఆశపడుతుంటుంది.

ఒకరు చాలా గొప్ప విషయాలకోసం ఆశపడుతున్నప్పుడు అతని ఎదురుచూపులు పెద్ద స్థాయిలో ఉంటుంటాయి. కృషి కూడ చాలా పెద్దదిగా ఉంటుంది. అటువంటి నిరంతర కృషే సదరు వ్యక్తిని సాధకునిగా మార్చేస్తుంటుంది. అది పలువురికి మంచిని చేస్తుంటుంది.

సగటు మనుషులు సగటు విషయాలకోసమే ఆశ పడుతుంటారు. విజయసాధకులైన మనుషులు అత్యుత్తమ సాధనల కోసమే ఆశపడుతుంటారు.

మన మనస్సు ఏ స్థాయికి ఆశపడుతుంటుందో, ఆ స్థాయికి తగిన విషయాలనే మనం చేయగలం. మనస్సులోని ఆశలకు హద్దులే లేవు. కాబట్టి హద్దులు దాటిన మంచి ఆశలను మనస్సులో తలెత్తేవిధముగా చేయండి.

చలనం లేని మనస్సులో పెద్ద పెద్ద ఆశలు రేకెత్తుతున్నప్పుడు, వాటిని సాధించేందుకు తగిన కృషి ప్రారంభమవుతుంటుంది. సందిగ్ధతతో ఉంటుండే మనుషులు పెద్ద సాధనలకోసం ఆశిస్తుంటారు. అయితే, వాటిని చేరుకునే మార్గాలు సదరు వ్యక్తులకు తెలియడం లేదు. అందువలన వారికి నిరాశలే మిగులుతుంటాయి.

అత్యుత్తమమైన ఆశలు మనలను సరైన నిర్ణయాలు తీసుకునేవిధంగా చేస్తుంటాయి. ఆ నిర్ణయాలే మనం చేసే పనులకు కారణకర్తలుగా ఉంటుంటాయి. ఆ పనులే మనలను సాధకులుగా మార్చేస్తూ ఉంటాయనేది నిజం.

మనిషి మనస్సే ఆశలను పుట్టించే గర్భసంచి. రోజూ మంచి ఆశలు, తప్పుడు ఆశలు అక్కడ పుడుతుంటాయి. ఎటువంటి ఆశలు అధికంగా పుడుతున్నాయనే విషయాన్ని అనుసరించే, ఒకరి యొక్క గుణగణాలు రూపుదిద్దుకుంటున్నాయి.

మనస్సులో మనం ఆశావహమైన భావనలను ఏర్పరుచుకున్నట్లయితే, మంచి సమాచారాన్నే మనస్సుకు చేరవేస్తున్నట్లయితే, ఆ మనస్సు ఋజువర్తనతో కూడిన ఆశలను మాత్రమే అందిస్తుంటుంది. ఆవిధంగా లేని మనస్సు, నిరాశావహ భావనలలో మునిగిపోయి, ఒకరిని తప్పుడు ఆశల దిశగా నెట్టివేస్తుంటుంది.

బలమైన, ఋజువర్తనతో కూడిన పెద్ద పెద్ద ఆశలను ఏర్పరచుకుంటుండే మనుషులు, సదరు ఆశల వలన ప్రోత్సాహాన్నిపొందుతుంటారు. సదరు ఆశలు వారి యొక్క కార్యనిర్వహణను మార్చేస్తుంటాయి. వారి గుణగణాలను రూపుదిద్దుతుంటాయి. జీవిత లక్ష్యాలను రూపొందించి ముందు పెడుతుంటాయి. ఫలితంగా వారి యొక్క తలవ్రాతే మారిపోతుంటుంది. ●

# ఆశలకు ఆనకట్ట వేయండి!





# స్థిరమైన జీవితం కోసం ఆశించండి!

పలువురి జీవితాలు ఒక కొండదారి వంటివి. అకస్మాత్తుగా పైకి వెళుతుంది; అకస్మాత్తుగా లోయలోకి వెళుతుంది. ఒకచోట ఎండలు సెగలు కక్కుతుంటాయి; ఇంకొకచోట కుండపోత వర్షం కురుస్తుంటుంది. ఏదీ శాశ్వతం కాదు. ఒక ముంపు తరువాత ఏమి ఎదురవుతుందనే విషయం తెలియదు. కోరుకుంటూ, లేక కోరుకోకుండా పలువురు ఇటువంటి జీవనమార్గంలోనే పయనిస్తున్నారు. అందుకనే స్థిరమైన జీవితమే పలువురి ఆశగా ఉంటోంది.

ఉద్యోగ నిమిత్తం, ఏదో ఒక ఊరుకి వెళ్ళాల్సిన పరిస్థితుల మధ్య నున్న ఒకతను, ఏదో ఒకచోట నివాసం ఉంటూ స్థిరమైన ఉద్యోగాన్ని చేస్తుండే జీవితం కోసం ఆశించాడు. ప్రతిరోజూ ఎంత ఆదాయం లభిస్తుందనే విషయము పట్ల స్పష్టతలేని ఒక వ్యాపారి, స్థిరమైన ఆదాయం లభించాలని ఆశపడుతున్నాడు. సొంతిల్లు, తగిన జీవిత సహచరి, పిల్లలకు మంచి ఉద్యోగ అవకాశాలు లభించే చదువు అంటూ మనుషుల యొక్క ఆశలు, కలలు స్థిరమైన జీవితం దిశగానే ఉంటూ ఉంటాయి. 'కష్టాలు ఉండకూడదు, సంతోషం మాత్రమే ఉండాలి' అనేదే పలువురి ఆశగా ఉంటుంటుంది.

జీవితంలో 40 యేళ్ళ వయస్సుకుపైన కూడ నూతన రంగంలో రిస్క్ తీసుకుంటుండే కొందరు, తమ కుటుంబానికి తగిన ఆదాయ వనరులను ఏర్పాటు చేసిన తదనంతరమే ఆ రిస్కును తీసుకుంటుంటారు. కొంతమందికి స్థిరమైన జీవితం లభిస్తుంటుంది. పలువురికి అదొక నెరవేరని ఆశగా మిగిలిపోతుంటుంది.

మనుషులకు ఉన్నట్లుగానే అన్ని జీవులకు స్థిరమైన జీవితానికి సంబంధించిన ఆశ ఉంటూనేవుంటుంది. అయితే, వాటికి అది లభించడం లేదు. శీతాకాలంలో తమ దేశంలోని చలిని తట్టుకోలేకపోతుండే కొన్ని పక్షిజాతులు భారతదేశానికి వలస వస్తుంటాయి. వాటికి జీవించాలనే ఆశ ఉంది. స్థిరమైన జీవితం లభించడం లేదు. వేసవికాలంలో అడవులలో తమకు తగిన ఆహారం లభించకపోవడంతో, పలు జంతువులు వేరేచోటుకు చేరుకుంటుంటాయి. వేటాడుతుండే జంతువుల నుంచి ప్రాణాలను రక్షించుకునేందుకు చిన్న చిన్న జంతువులు వేర్వేరు ప్రదేశాలకు చేరుకుంటుంటాయి. వాటికి వేరొక మార్గం లేదు. స్థిరమైన జీవితానికి ఆ యా ప్రదేశాలకు చేరుకోవలసిన పరిస్థితులు.

పోటీలు ఎక్కువగా ఉంటుండే పరిస్థితులు, భద్రత లేని ఉద్యోగం, అవకాశాలను లాక్కెళుతుండే మనుషులు, దగ్గరి బంధుమిత్రులే మోసం చేస్తుండే పరిస్థితులు అంటూ అన్నింటినీ దాటుకుని స్థిరమైన జీవితాన్ని ఏర్పాటు చేసుకోవడమనేది పలువురికి పెనుసవాలుగానే ఉంటోంది. వీటన్నింటినీ దాటుకుని బలమైన బంధాలను, స్థిరమైన ఆదాయాన్ని పొందే పరిస్థితులను ఏర్పాటు చేసుకున్నవారు అత్యంత భాగ్యవంతులు.

స్థిరమైన జీవితం లభించిన పిదప, పలువురు రిస్క్ తీసుకునేందుకు ఇష్టపడటం లేదు. ఆ తరువాత వారి యొక్క జీవితాలలో పెద్ద మార్పులు ఏర్పడటం లేదు. అందువలననే పలువురు తమ ప్రతిభకు, అర్హతకు పొంతనలేని, సాధారణమైన పనులను చేస్తుంటారు. 'నేను వీటన్నింటినీ దాటుకుని సాధించగలను' అని భావిస్తూ ఉండేవారు, ధైర్యంగా రిస్కును చేయవచ్చు. ఈ విషయంలో ఏమాత్రం వెనుకాడ వలసిన పని లేదు.

నా ఇల్లు ఈవిధంగా ఉండాలి. వీళ్ళందరూ నా స్నేహబృందంలో ఉంటుంటారు. నా పరిస్థితి ఈవిధంగా మారిపోవాలి. ఇటువంటి పనినే నేను చేయాలి అనుకుంటూ తన చుట్టూవున్న చిన్న ప్రపంచాన్ని ఇటువంటి వ్యక్తులే మార్చేస్తుంటారు. స్థిరమైన జీవితము కావలసినదే, అయితే, తమ స్థాయికి, ప్రతిభాపాటవాలకు తక్కువైన జీవితాన్ని జీవించడం అనేది మనలను మనమే ఏమార్చుకుంటున్నట్లన్నమాట! కాబట్టి ఈ విషయంలో స్పష్టత ఉండాలి.

‘ఆశలే అన్నివిధాలైన కష్టాలకు కారణము’అనే బుద్ధ భగవానుని సూక్తిని చెబుతూ, ‘దేనిని ఆశించవద్దు’అని చెబుతుంటారు గురువులు. అయితే ‘ఆశలు లేకుండా జీవించాలి’అనే భావన కూడ ఓవిధమైన ఆశే కదా! అందువలన ‘అన్నింటినీ ఆశించు’ అని చెబుతుండేవారు కూడ ఉన్నారు. ఈ విషయాలను అవగతం చేసే విధంగా ఓ కథను చెబుతుంటారు.

అడవిలో ఒక కోతి జీవిస్తోంది. ఒకసారి అది రోగం బారినపడినప్పుడు, దాని శరీరమంతటా పేనులు. తలపైన మాత్రమే కాకుండా, శరీరంపైనున్న వెంట్రుకలలో వందలసంఖ్యలో పేనులు కాపురాలు పెట్టాయి. అందువలన ఆ కోతి శరీరము సన్నబడిపోయి, బక్కగా తయారయ్యింది. పేనులను వదిలించుకోవడం తెలియలేదు.

ఒకరోజు అడవిలోనున్న సరస్సులో మంచినీళ్ళను త్రాగేందుకు వెళ్ళింది ఆ కోతి. మామూలుగా సరస్సు ఒడ్డునున్న చెట్టు కొమ్మపై కూర్చుని, దానిపైనుంచి వంగుతూ నీళ్ళు త్రాగుతుంటుంది. ఈసారి జడివానలు కురవడంతో ఆ చెట్టే మునిగిపోయే స్థాయికి సరస్సు నిండిపోవడంతో, ఆవిధంగా త్రాగేందుకు కుదరలేదు. కాబట్టి, సరస్సులోకి దిగి నీళ్ళు త్రాగింది.

ఆ కోతి సరస్సులో దిగినప్పుడు, కాళ్ళపైనున్న పేనులు, అలాగే పైకి రావడాన్ని కోతి గమనించింది. వెంటనే కోతి సరస్సులో మరింత లోతుగానున్న ప్రదేశానికి చేరుకుంది. పేనులు నీటిలో మునిగిపోకుండా ఉండేందుకై పైకి చేరుకోసాగాయి. వెంటనే కోతి మనస్సులో ఒక ఆలోచన. ఒక చిన్న చెట్టుకొమ్మను చేత్తో బాగా పైకెత్తి పట్టుకుని సరస్సులో మరింత లోతుకు దిగసాగింది. దాదాపు ఆ కోతి నీటిలో పూర్తిగా మునిగిపోయే స్థితికి చేరుకున్నప్పుడు, దాని శరీరంపైనున్న పేనులన్నీ ఆ కొమ్మను చేరుకున్నాయి. వెంటనే ఆ కొమ్మను నీళ్ళల్లోకి విసిరేసిన కోతి, సరస్సు ఒడ్డుకు చేరుకుంది. ఇప్పుడు ఆ కోతి శరీరంపైన ఒక పేను కూడ లేదు.

కోతి, తనను పీడించిన పేనుల బారినుండి తప్పించుకున్నట్లుగా, మనం ఆశల నుంచి తప్పించుకునేందుకు కుదురుతుందా? ఎటువంటి ఆశ లేకుండా జీవించేందుకు కుదురుతుందా? అన్ని విధాలైన కష్టాలకు ఆశలే ప్రధాన కారణం’ అనుకుంటూ, వాటిని ఒక ప్రక్కకు నెట్టివేస్తే, ఆశలే లేని జీవితం అర్థవంతమైనదిగా మారిపోతుందా? ఆ జీవితంలో మనకు ఎటువంటి స్వారస్యం లభిస్తుంది? అసలు ఆశలే లేకుండా జీవితాన్ని నెట్టుకురావడమనేది ఎలా సాధ్యం?

# ఆశలే లేకుండా మనం జీవించాలా?





ఆశించడంలో ఎటువంటి తప్పు లేదు. మన జీవితంలో ఖచ్చితంగా వాటికి స్థానాన్ని కల్పించాలి. అవసరానికి సంబంధించి రేకెత్తే ఆశలకు, ఆడంబరంకోసం రేకెత్తే ఆశలకు మధ్యనున్న తేడాలను గమనించాలి. ఆహారం, దుస్తులు, ఇల్లు, కుటుంబంకోసం ఆర్థిక అవసరాలు, ప్రాథమిక అవసరాలను పొందేందుకు ఆశించడంలో తప్పు లేదు. ఆ యా ఆశలు నెరవేరుతున్నప్పుడు సంతోషానందాలు లభిస్తుంటాయి. తన స్థాయిని మించిన ఆడంబరాలకోసం ఒకరు ఆశ పడుతున్నప్పుడు, అతనికి సంతోషమో, ప్రశాంతతో లభించదు. సదరు ఆశలు నెరవేరనప్పుడు విరక్తి భావనలతో ఉంటుంటారు. జీవితంలో ప్రశాంతత కనుమరుగైపోతుంటుంది. కాబట్టి ఈ విషయములో తగిన స్పష్టతను కలిగివుండాలి.

ఆశకు అంతమే లేదు. ఒక ఆశ నెరవేరితే, ఇంకొక కొత్త ఆశ మనస్సులో తలెత్తుతుంటుంది. ఇది మన ప్రశాంతతను చెడగొడుతుంటుంది. ఎటువంటి పరిస్థితులలో కూడ నిరంతరమైన సంతోషం మరియు మనశ్శాంతిని అది అందివ్వడం లేదు. తృప్తి అనే విషయాన్ని కొన్ని ఆశలు చేరుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుంటుంది.

ఉదాహరణకు ఒక దృశ్యశ్రవణ యంత్రాన్ని (టి.వి) కొంటున్నారు. 'మన ఇంట్లో అందరి కాలక్షేపం కోసము ఒక మంచి దృశ్య శ్రవణ యంత్రాన్ని కొనాలి' అని ఆశపడటం సహజమే. మన ఆదాయాన్ని అనుసరించి, ఇంటి కొలతలకు తగినట్లుగా దృశ్యశ్రవణ యంత్రాన్ని కొనుక్కోవచ్చు. దానిని కొనగానే మనస్సులో తృప్తిగా అనిపిస్తుంటుంది. అయితే 'ప్రక్కింట్లోనున్న దృశ్యశ్రవణ యంత్రం కంటే పెద్దది కొనాలి' అని, 'మన చుట్టాల ఇంట్లో ఉన్నట్లుగా, అటువంటి దృశ్య శ్రవణ యంత్రాన్ని కొనాలి' అని ఆశించడం సరైనది కాదు. ఆవిధంగా కొనుక్కున్న దృశ్య శ్రవణ యంత్రం తాత్కాలికంగా సంతోషాన్ని అందించవచ్చు. మరలా వాళ్ళ ఇళ్ళల్లోనున్న దృశ్య శ్రవణ యంత్రాలు మారగానే, ఆ సంతోషం మాయమైపోతుంటుంది.

పలు వస్తువులు ఈవిధంగానే మనకు తాత్కాలికమైన సంతోషాన్ని అందిస్తుంటాయి. 'మనం అనుకున్నది సాధించాము' అనే గర్వాతిశయం మనలో పొడచూపుతుంటుంది. సదరు ప్రారంభకాల సంతోషము, కొన్ని రోజులలో కనిపించకుండా పోతుంటుంది. మనం దానికి సంబంధించిన స్వారస్యాన్ని కోల్పోతున్నాము. వేరే ఏదో ఒక వస్తువుపై ఆశను పెంచుకుంటున్నాము. ఈవిధంగా ఒక గొలుసుకట్టులాగ ఆశలు వరుసగా మారుతూనేవుంటాయి.

ఇల్లు, కారు, ఆదాయము, వసతిసౌకర్యాలతో కూడిన జీవితం అంటూ అన్ని ఆశలు నెరవేరినట్లయితే నిరంతరమైన సంతోషం దొరుకుతుందని నమ్ముతుండేవారు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఒకరి సంతోషానికి ఇటువంటివే ప్రధాన కారణమని అంటే, ఏడెనిమిది ఇళ్ళు, వరుసగా విదేశీ కారులు, కోటానుకోట్ల డబ్బులను అందించే వ్యాపారాలు అంటూ జీవిస్తోన్న కోటీశ్వరులు అందరూ ఎంతో గొప్ప సంతోషానందాలతో ఉండాలి కదా! ఆవిధంగా లేదన్నదే నిజం.

పేదరికం, కొన్ని కొన్ని ఇబ్బందికరమైన విషయాలు ఆ కోటీశ్వరుల జీవితాలలో లేకపోవచ్చు. కానీ, వారి యొక్క ఆశలు ఇంకా పెద్దవిగానే ఉండొచ్చు. ఫలితంగా వారికి సంతోషానందాలు లేవు.

ఆశలు ఏవిధంగా ఉండాలనే విషయాన్ని గురించి ఒక కథను ఉదాహరణగా చెప్పవచ్చు. ఒక యువకుడు ఎలాగైనాసరే, ఒక గొప్ప ధనవంతునిగా మారాలని ఆశపడుతుంటాడు. అందుకు తగిన అనేక ప్రయత్నాలను చేసిన పిదప, ఒకసారి 'దేవుని ప్రార్థిస్తూ, కఠినమైన తపస్సు చేస్తే, ఆయన నేరుగా వచ్చి వరాన్ని ఇస్తాడు' అంటూ ఒక గురువు, తన ఆధ్యాత్మిక ఉపన్యాసంలో చెప్పిన విషయాన్ని విన్నాడు. వెంటనే అడవిలోకి చేరుకుని తపస్సు చేయడాన్ని మొదలుపెట్టాడు. దేవుడు ప్రత్యక్షమవగానే, మూటలు మూటలుగా బంగారపు నగలు, పెట్టెలుపెట్టెలుగా డబ్బులు, వందల ఎకరాల పొలాలు, ఇళ్ళు అంటూ అన్నింటినీ చాకచక్యంతో ఒకే ఒక వరం ద్వారా పొందాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఎన్నో సంవత్సరాలు తపస్సు చేసినప్పటికీ, దేవుడు ప్రత్యక్షం కాలేదు. అయితే అతను తన ప్రయత్నములో ఏమాత్రం వెనుకడుగు వేయలేదు.

ఆలోపు అతనికి వయస్సు పైబడింది. ఒక సన్యాసిలాగ మారిపోయాడు. అడవిలో అతడ్ని చూసిన పలువురు, అతని శిష్యులుగా మారిపోయారు. ఆశ్రమాన్ని కూడ నిర్మించారు. ప్రక్కనున్న గ్రామంలో ప్రజలు వచ్చి, వారికి కావలసినవి అందించారు. ఒంటరితనంతో తను పొందిన అనుభవముతో ఆధ్యాత్మిక భావోద్వేగాలతో తన శిష్యులకు పాఠాలను ఆసక్తికరంగా బోధించసాగాడు. ఫలితంగా అతని ఆశలన్నీ మాయమైపోయి, ఒక విధమైన మానసిక తృప్తి లభించింది. తన ఆశను గురించి మరచిపోయాడు.

ఒకరోజు అతను ప్రార్థన చేస్తున్నప్పుడు, సరిగ్గా దేవుడు ప్రత్యక్షమయ్యాడు. ''నీకు ఏమైనా కావాలా?'' అని అడిగాడు. అందుకు అతను ''నేను ఆశతో వరంకోసం తపస్సు చేసినప్పుడు మీరు రాలేదు. ఇప్పుడు నాకు ఎటువంటి ఆశలు లేవు. ఇప్పుడు వచ్చి వరాన్ని ఇస్తానంటున్నారు. ఎందుకు?'' అని అడిగాడు. అందుకు దేవుడు, ''నిన్ను కలుసుకునేందుకు అడ్డంగా ఉన్నవి ఆ ఆశలే'' అని బదులిచ్చాడు.

తృప్తిని అందించే ఆశలతో జీవించడమే ప్రశాంతతకు తగిన మార్గం అనేది అనుభవసారం నేర్పించుతోన్న పాఠం! ●



# ఆశ, విజయం!

ఒక గ్రామంలో రాళ్ళను పగులగొట్టే కూలీ ఉన్నాడు. రోజూ ఎన్నో గంటలపాటు కృషి చేస్తూ రాళ్ళను పగులగొడితే, అతని కుటుంబానికి ఆకలి తీరుతుందనే పరిస్థితి. ఒకరోజు ఆ రాజ్యానికి మహారాజు, పల్లకిలో కూర్చుని, తన పరివారములో రావడాన్ని చూశాడు. 'ఈ రాజు ఏమంతగా కష్టపడాల్సిన పనే లేదు, ఆయన కోసం పనులను చేసేందుకు చాలామంది ఉన్నారు. ఆయన ఉత్సాహంతో కాలక్షేపం చేస్తున్నాడు. మనం రాజులాగ పుట్టివుండొచ్చు' అంటూ ఆశగా భావించాడు.

ఆ మరుక్షణమే అతను రాజులాగ మారిపోయాడు. అతనికి ఆశ్చర్యం! ఎండలలో నగరంలో వెళ్తున్నప్పుడు, సూర్యుని వేడిమికి తట్టుకోలేకపోయాడు. తలపైనున్న కిరీటం వలన తలంతా చెమట. 'సూర్యుడే శక్తివంతుడు అనుకుంటాను. మనము సూర్యునిగా ఉంటే బాగుండేది కదా?' అని అనుకోవడం ఆలస్యం, అతను సూర్యునిగా మారిపోయాడు. సూర్యుని వేడిమిని మేఘాలు అడ్డుకుంటున్నప్పుడు, మేఘాలే శక్తివంతమైనవిగా భావించి, మేఘంలాగ మారిపోయాడు. మేఘాన్ని, గాలి విడగొడుతున్నప్పుడు, తను గాలిలాగ మారిపోవాలని ఆశపడ్డాడు. వెంటనే గాలిలాగ మారిపోయాడు.

గాలిని ఒక కొండ అడ్డుకున్నప్పుడు, కొండే శక్తివంతమైనదని భావించి, కొండలాగ మారిపోయాడు. అయితే, ఆ కొండనే ఒక కూలీ పగులగొడుతుండటాన్ని చూడగానే, రాళ్ళను పగులగొడుతోన్న ఆ కూలీ బలవంతుడని భావించాడు. ఆ మరుక్షణమే అతను గతంలోలాగ రాళ్ళను పగులగొడుతుండే కూలీలాగ మారిపోయాడు.

'ఇతరులను చూసి ఆశపడవద్దు; మనం ఏవిధంగా ఉన్నప్పటికీ, అదే శక్తివంతమైన స్థితి' అనే విషయాన్నే ఈ కథ అవగతం చేస్తోంది. మన ఆశలు ఏవిధముగా ఉంటే, మనకు విజయము లభిస్తుంది? అందుకు తగినవిధంగా మనం ఏం చేయాలి?

- ఋజువర్తనతో కూడిన ఆశ, ఆశను నెరవేర్చుకునేందుకు తగిన పథకం, దానికి సంబంధించిన కృషి...ఇదే విజయానికి సూత్రం.
- ఆశలను పూర్తిగా వదిలేయాల్సిన అవసరం లేదు. ఆశలను తగిన విధముగా నెరవేర్చుకుంటూ చక్కనైన జీవితాన్ని జీవించడమే ఉత్తమం అనేది నిజం.
- ఒక అవసరాన్ని తలుచుకుంటూ రేకెత్తిన ఆశ, ఆ అవసరం నెరవేరగానే తొలగిపోవాలి. ఇంకా ఇంకా అంటూ తలెత్తుతుండే పేరాశలను కట్టుబాటులో పెట్టుకోవాలి.
- మనస్సులో అనవరమైన ఆశ తలెత్తినట్లయితే, 'ఇది తప్పు, దీని వలన సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి నేను దీనిని వదిలేస్తాను' అని స్పష్టతతో తీర్మానించుకోవాలి. ఎప్పటికీ దానికి భిన్నంగా ప్రవర్తించకూడదు.
- ఆశను నెరవేర్చుకోకుండా, దానిని వదిలేయకుండా, సదరు ఆశను మనస్సులో మోస్తూవుంటే మానసిక ప్రశాంతత మాయమైపోతుంటుంది; తత్ఫలితంగా శరీరం కూడ రోగాలను ఆహ్వానించేవిధంగా తయారైపోతుంటుంది. ఏ పనినైనా సంపూర్ణంగా చేయకుండా అపజయాలను ఎదుర్కోవడం జరుగుతుంటుంది.
- మన ఆశలు మన యొక్క స్థాయికి తగిన విధంగా, మానసిక ప్రశాంతతను చెడగొట్టనివిధంగా ఉండటం అత్యంతావశ్యకం. సదరు ఆశ ప్రకృతిసహజంగా, సాధించేవిధంగా ఉండాలి.
- మన ఆశ వలన, మనకు లేక ఇతరులకు కష్టాలు ఎదురుపడకూడదనుకుంటే, సదరు ఆశను వదిలేయాలి. చెడు ఫలితాలను అందించే ఆశలను కూడ దూరంగా నెట్టివేయాలి.

ఆశలను చక్కగా క్రమబద్ధీకరించినట్లయితే, విజయ శిఖరాలను తప్పకుండా చేరుకోవచ్చు. ఆ విజయం ద్వారా మంచి మంచి ఫలితాలను పొందవచ్చనే విషయం నిజం.



# ఆశకు నాలుగు గుణాలు!

మంచి ఆశలతో మాత్రమే మన జీవితం ముందుకు సాగుతుండాలి. అప్పుడే మనం వెళ్తుండే మార్గం, మన జీవితలక్ష్యం సక్రమంగా ఉంటుంటాయి. ఒక్కొక్కరోజు ఈవిధమైన స్పష్టతతో ఉంటుండాలి.

నిన్నటి ఆశలు మరియు పనుల యొక్క ఫలితాలే ఈరోజు మన యొక్క సంతోషానందాలు, కష్టనష్టాలు! ఋజువర్తనతో కూడిన ఆశలు సుఖాలను అందిస్తుంటాయి. తప్పుడు ఆశలు కష్టాలను అందిస్తుంటాయి. కొంతమందికి మనస్సులలో ఋజువర్తనతో కూడిన ఆశలు రేకెత్తుతుంటాయి. అయితే వాటిని పొందేందుకు తగిన మానసిక బలం వారిలో ఉండటం లేదు. అదే వారి సంతోషానందాలను లేకుండా చేస్తుంటుంది.

మనస్సులో తలెత్తుతుండే ఆశలే పలు సమయాల్లో మనకు సమస్యలను ఏర్పరుస్తుంటాయి. ఆశలు మారుతున్నప్పుడు, కార్యనిర్వహణ కూడ మారుతుంటుంది. మన జీవితం కూడ మారిపోతుంటుంది. ఆశలకు సంబంధించిన నాలుగు విషయాలను అర్థం చేసుకుంటే చాలు, మన జీవితం బలపడుతుంటుంది.

- ఒకరి మనస్సులో తలెత్తుతుండే తప్పుడు ఆశలే, అతని యొక్క జీవితాన్ని దిశ త్రిప్పుతుంటాయి. తప్పుడు ఆశలతో దారి తప్పి, తమ జీవితాలను ధ్వంసం చేసుకున్న ఎన్నో ఉదాహరణలు మన ముందు ఉన్నాయి. చెఱసాలలో ఉంటున్న ఖైదీలందరూ పేరాశ ప్రోద్బలంతో తప్పులను చేసినవారే. ఆశలు వాటంతటకు అవే రేకెత్తుతుంటాయి. కొన్నిసార్లు నయవంచకులైన స్నేహితుల ద్వారా నాటబడుతుంటాయి. ఇలా మన మనస్సును ఆందోళన పరిచేందుకు ఎన్నెన్నో విషయాలున్నాయి. వాటి నుంచి దూరంగా జరుగడాన్ని అలవాటు చేసుకోవాలి.

- ఆశలు శక్తివంతమైనవి. ఒక గొలుసుతో కట్టి లాక్కెళుతుండే పిల్లిలాగ, సదరు ఆశలు మిమ్మల్ని లాక్కెళుతుంటాయి. అధికారములో ఉంటూ తప్పులు చేస్తుండేవారిని చూడండి... పేరాశలే వారి చేత అటువంటి తప్పులు చేసేందుకు ప్రోత్సహిస్తుంటాయి. మన జీవితంలో ఎన్నెన్నో విషయాలు మన అదుపాజ్ఞలకు అవతల ఉంటుంటాయి. ఆశలు ఆవిధంగా మారిపోకూడదు. మన ఆశలన్నీ మన అదుపాజ్ఞలలోనే ఉండాలని ఆశించండి.

- మన మనస్సు అనేది నేల అనుకుంటే, ఆశలన్నీ విత్తనాలు. నాగలితో దున్ని, నీళ్ళు పోసి, సాగుచేస్తుండే పొలంలో మనం నాటుతుండే మంచి విత్తనాలకంటే ముందుగా కలుపుమొక్కలే అధికంగా మొలుస్తుంటాయి. కలుపుమొక్కలను పీకివేసి, నాటిన విత్తనాలకు ఎరువు వేసి సాగుచేస్తుండేవారే మంచి రైతు. ఋజువర్తనతో కూడిన ఆశలను మనస్సులో నాటి, పెంచుతుండే మంచి రైతులాగ మనం ఉండేందుకు ప్రయత్నించాలి. ఈ విషయంలో ఏమాత్రం అలక్ష్యం తగదు.

- మంచి మంచి పనులను చేస్తూ , మంచి పేరును పొందుతున్నామా? లేక తప్పులను ఎక్కువగా చేస్తూ శాపాలను ప్రోగుచేస్తున్నామా అనే విషయాన్ని ఆశలే తీర్మానిస్తుంటాయి. మన యొక్క ఆప్తమిత్రులో, శత్రువులో బయటలేరు. సరైన ఆశలతో ఋజువర్తనతో జీవించినట్లయితే మనమే మన యొక్క ఆప్తమిత్రులము. తప్పుడు పేరాశలతో సరైన మార్గములో పయనించకుండా ఉండిపోయినట్లయితే, మనమే మనకు బద్ధశత్రువులము. మీ యొక్క నెంబర్ 1 శత్రువును మీరే రూపొందించుకోవద్దు. ఎప్పుడు మీ యొక్క అత్యుత్తమ స్నేహితునిగా మాత్రమే మీరు ఉండేందుకు మీ వంతు ప్రయత్నాన్ని చేయాలి. ●

# ఆశల యొక్క హద్దు ఏది?

ఒక చిన్న పట్టణంలో రాము, సోము అనే ఇద్దరు సోదరులు గడియారాల దుకాణాన్ని పెట్టారు. రాము, దుకాణములో ముందుభాగంలో కూర్చుని గడియారాలను అమ్ముతుంటాడు. సోము దుకాణానికి వెనుకభాగములో దూరంగా కూర్చుని వాడకందారులు మరమ్మతు చేయమని ఇచ్చిన గడియారాలను సరిచేస్తుంటాడు.

దుకాణానికి వచ్చిన వాడకందారులు, గడియారాలను చూపించమని రాముని అడుగుతుంటారు. ''నాకు చెవులు సరిగ్గా వినిపించవు. కొంచెం పెద్దగా చెప్పండి''అని అంటుంటాడు రాము. అయితే నిజానికి అతనికి చెవులు బాగానే వినబడుతుంటాయి.

దుకాణానికి వచ్చిన వాడకందారుడు ఒక గడియారాన్ని ఎంపిక చేసుకుని, దాని వెలను గురించి అడుగుతాడు. రాము, తనకు దాని ధర తెలియనట్లుగా నటిస్తాడు. దుకాణానికి వెనుక గడియారాలను మరమ్మతు చేస్తోన్న సోముతో, ''ఈ గడియారం ధర ఎంత?''అంటూ పెద్దగా అరుస్తూ అడుగుతాడు. సోము అక్కడి నుంచే, ''ఎనిమిది వందల రూపాయలు''అని అరుస్తూ చెబుతాడు. సోము చెప్పిన విషయాన్ని వాడకందారుడు కూడ వింటాడు. చెవులు సరిగ్గా వినిపించనట్లుగా నటిస్తోన్న రాము, ''మూడు వందల రూపాయలు''అని చెబుతుంటాడు.

ఆ సమయంలో వాడకందారుడు బుట్టలో పడిపోతాడు. '800 రూపాయల గడియారం 300 రూపాయలకే దొరుకుతోందే!'అనుకుంటూ, లోలోపల గెంతులేస్తూ, వినిపించని రాము చెవులకు కృతజ్ఞతలను తెలియజేస్తూ, వెనువెంటనే డబ్బులను చెల్లించి, గడియారాన్ని తీసుకుని, వేగంగా వెళ్ళిపోవడం జరుగుతుంటుంది. వాడకందారుడు వెళ్ళగానే, రాము - సోము, తమలో తాము గొల్లుమని నవ్వుకుంటుంటారు. కారణం, ఆ గడియారం యొక్క అసలు ధర 200 రూపాయలే. వాళ్ళిద్దరూ ఈవిధంగా చేయాలని ముందుగానే మాట్లాడుకుని, చక్కగా నటిస్తూ, వ్యాపారాన్ని చేస్తుంటారు.

ఇది ఇంకొక తంత్ర వ్యాపారి యొక్క కథ. ఒక నగరంలోనున్న బస్టాండులో ఓ పెద్దాయన పండ్లవ్యాపారాన్ని చేస్తుంటాడు. ఒక్కొక్క బస్సులోకి పండ్లబుట్టతో ఎక్కి, పెద్దగా కేకలేస్తూ పండ్లను అమ్ముతూ ఉంటాడు. ఒకరోజు జామకాయల బుట్టతో ఒక బస్సులోకి ఎక్కాడు. ''ఐదు జామపండ్లు ఇరవై రూపాయలు''అంటూ కేకలేస్తూ బుట్టలోని పండ్లను అమ్మేందుకు ప్రయత్నించాడు. అతడిని చూస్తే జాలిగా అనిపించినప్పటికీ, ఏ ఒక్కరూ పండ్లను కొనలేదు. బుట్టను మోయలేక నానాఅవస్థలు పడుతూ, ఆ పెద్దాయన బస్సులోనుంచి కిందికి దిగాడు. అయినా ఆ పెద్దాయన తన ప్రయత్నాన్ని నిలిపేయలేదు.

ఆ మరుక్షణమే ఓ యువకుడు చురుకుదనముతో ఆ బస్సులోకి ఎక్కాడు. ''ఆరు జామపండ్లు ఇరవై రూపాయలు''అంటూ కేకలు వేశాడు. ''ఆపిల్‌పండు కంటే పోషకాలున్న పండు.మనఊరుజామకాయ''అంటూజామపండు పోషక విలువలను గూర్చి పెద్ద పెద్దగా అరుస్తూ చెప్పాడు. ఎక్కువమంది పోటీలు పడుతూ ఆ యువకుని దగ్గర జామకాయలను కొనుక్కున్నారు.

ఆలోపు ఇంకొక బస్సులోకి ఎక్కిన పెద్దాయన, అక్కడ కూడ ''ఐదు జామపండ్లు ఇరవై రూపాయలు''అని కేకలు వేస్తూ అమ్మేందుకు ప్రయత్నించాడు. అక్కడ కూడ ఏ ఒక్కరూ





అతని దగ్గర జామకాయలను కొనలేదు. ఆ తరువాత ఆ యువకుడు బస్సులోకి ఎక్కి, ''ఆరు జామపండ్లు ఇరవైరూపాయలు''అని కేకలేస్తూ చాలాపండ్లను విక్రయించడం జరిగింది.

ఎం.బి.ఏ చదివిన ఒక వ్యాపారి సలహాదారుడు ఈ దృశ్యాలను చూస్తున్నాడు. పెద్దాయనను పిలిచిన ఆయన, ''ఆ యువకుని సామర్థ్యం మీలో లేదు. అతనికి పోటీగా మీరు కూడ అదే ధరకు విక్రయించాలి. ఎక్కువ పండ్లను టోకుధరకు కొన్నట్లయితే, అతనికంటే తక్కువ ధరకు మీరు విక్రయించవచ్చు. అధికలాభం కోసం పేరాశ పడవద్దు. లాభాన్ని కాస్తంత తగ్గించుకుని, అధికంగా పండ్లను విక్ర యించేందుకు ప్రయత్నించండి''అని చెప్పాడు.

ఆ పెద్దాయన నవ్వుతూ, ''ఆ పిల్లాడు వేరెవ్వరో కాదు, నా మనుమడే. ఈ పండ్ల బుట్ట కూడ వాడిదే. 'ఆరు పండ్లు, ఇరవై రూపాయలు'అంటూ అమ్మేందుకు, వెంటనే కొనుక్కునేందుకు ఎవ్వరికీ మనసొప్పదు. అందుకే నేను, 'ఐదు జామ పండ్లు, ఇరవై రూపాయలు'అంటూ అరుచుకుంటూ వెళ్తాను. నా తరువాత, నా మనుమడు 'ఆరు జామపండ్లు, ఇరవై రూపాయలు'అంటూ అమ్మకాన్ని మొదలు పెడుతుంటాడు. ధర తక్కువ కాబట్టి కొంటుంటారు. జనం మనస్సును మార్చేందుకే నన్ను ముందు పంపిస్తాడు. ఇదొక వ్యాపార తంత్రం''అంటూ వివరించాడు.

ఆశ అనేది నిప్పు వంటిది. ఆ నిప్పు బియ్యాన్ని చక్కగా ఉడకబెడుతుంటుంది. తప్పుగా ఉపయోగిస్తే ఇంటినే కాల్చివేస్తుంది. మనస్సులో మంచి ఆశలే ఉండా లని అనుకున్నప్పటికీ, దానితోపాటు పేరాశలు కూడ వస్తుంటాయి. పేరాశలు, మంచి ఆశలను ధ్వంసం చేయగల శక్తిని కలిగివుంటాయి. ఎందుకంటే, పలువురు పేరాశల ప్రక్కకే జరుగుతుంటారు.

మనం ప్రాతఃకాలంలో నిద్ర లేవగానే, మన ఆశలు కూడ మేల్కొంటుంటాయి. పలు ఆశలు పేరాశలని మనకే తెలుసు. వాటి వలన మనశ్శాంతి కోల్పోతామని తెలిసినప్పటికీ, వాటి యొక్క బంధాల నుంచి తప్పుకోవడం లేదు. నదిలోనుంచి ఎగిసెగిసి పడుతుండే అలలలాగ అవి ముంచేస్తూ ఊపిరాడకుండా చేస్తాయనే హెచ్చరిక భావన ఉండాలి.

కళంకంలేని పిల్లల మనస్సులలో ఆశలు ఉండటం లేదు. పెరిగేకొలదీ మన కంటే ఆశలే వేగంగా పెరుగుతుంటాయి. యువత, వృద్ధులు అంటూ ఏ వయస్సు లోని వారినైనా ఆశలు వదలడం లేదు. ఆశల యొక్క హద్దులను గమనించి, వాటిని అదుపులో పెట్టుకోవాలి. వాటికి తగిన మార్గాలను వెదుకుతుండేవారే, మానసిక ప్రశాంతతను పొందుతుంటారు. ●


రామ్‌రాజ్

తేటతెలుపు

భావనలు

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 7 సంచిక - 4

జూలై, 2024

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ

తరు మీడియా (ప్రై) లిమిటెడ్

నెం : 10/55, రాజు స్ట్రీట్,

వెస్ట్ మాంబళం, చెన్నై - 600033.

email: contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by

**K.R. NAGARAJAN**

Published from

10, Sengunthapuram, Mangalam Road

TIRUPUR-641604, TAMILNADU

Phone No : 0421- 4304106

Cell No : 98422 74137

# ట్విట్టర్ ఆశ

**@Ramya03775109**

అధికంగా ఆశ పడుతున్నప్పుడే, జీవితం అత్యంత సులభంగా ఏమార్చుతుంటుంది.

**@Allwar_Ajith**

నిరంతర కృషి చేయాలనే ఆశ ఒకరి మనస్సులో తలెత్తితే, వేరే ఏవిధమైన ఆశకు చోటు ఉండదు.

**@sankarguruu**

ఆశను అణిచిపెట్టడం తెలిసినట్లయితే, అన్నీ మన పాదాలచెంత దొరుకుతుంటాయి.

**@mgspooja**

చిన్నారిగా ఉన్నప్పుడు కొన్ని వేలసంఖ్యలో ఆశలు...పెరిగి పెద్దయిన తరువాత ఒకే ఒక ఆశ మాత్రమే, 'చిన్నారిగానే ఉంటే బాగుండేది కదా!' అని.

**@koolu_twitz**

తన బలాన్ని గురించి మరచిపోయి మావటిపై ఏనుగు కురిపించే ప్రేమానురాగాలులాగ, కల్తీలేని ప్రేమాభిమానాలే అందరికీ పంచాలని ఆశ!

**@Qalbi_zm**

ఇతరులు నీవైపు తిరిగి చూడాలని ఆశపడినట్లయితే, నువ్వు ఎవరి వైపు తిరిగి చూడకుండా నీ పనిని మాత్రం చేస్తుండాలి.

**@_SUMI_Twitz_**

ఆశపడవచ్చు, కానీ పేరాశ ఉండకూడదు. అది అధఃపాతాళానికి త్రోసివేస్తుందనే విషయం కాలమే అవగతం చేస్తుంటుంది.

**@sThivagaran**

ఆశలన్నింటినీ అనుభవించిన తదనంతరం నేను కూడ బుద్ధునిగా మారిపోతాను...అప్పటివరకు వేచియుండు బోధివృక్షమా!

**@mujib989898**

అవిరళ కృషిని చేసేందుకు సిద్ధపడినట్లయితే, అర్హతను మించి ఆశించడంలో కూడ తప్పు లేదు.

**@SaranyaaaRaj**

నెరవేరదని తెలిసినప్పటికీ, ఏమాత్రం తగ్గకుండా నిండుతూ ఉంటుండే ఆశలన్నీ ఎటువంటి శాపాలో?!

**@Vasanth920**

మనం చిన్నవయస్సులో చెప్పిన అబద్ధాలన్నీ మన యొక్క ఆశలే. సదరు అబద్ధాలతో సంతోషంగా కాలాన్ని నెట్టుకొచ్చాము కదా!

**@Saraa_Ram22**

ఆశలు లేనిచోట, నేరాలు తగ్గిపోతుంటాయి.

**@m_a_h_e_s27**

ఆశలు లేని వ్యక్తి మహారాజులాగ మారిపోతుంటాడు.

**@Manivannan_K**

పేదరికం పీడించడం అనేది ఐశ్వర్యం తగ్గిపోవడం వలన కాదు...పేరాశలు పెరిగిపోతుండటం వలన!

**@saattooran**

నెరవేరిన ఆశలను అనుభవించడం తెలియనివాడు మనిషి. అర్హతకు మించిన ఆశలు, మనిషిని ప్రశాంతంగా జీవించేందుకు అనుమతించవు. న్యాయమైన ఆశలు జీవితాన్ని బలపరుస్తుంటాయి. స్థాయిని మించి ఆశించవద్దు.

**@its_yazhini**

కల్పన అనే దుప్పటి క్రింద దాగున్నాయి...మన యొక్క నెరవేరని ఆశలు!

**@saattooran**

హద్దులు మీరుతుండే ఆశలు జీవితాన్ని తలక్రిందులు చేస్తుంటాయి. అన్నింటికీ ఆశపడవద్దు. జీవితం యొక్క ఆవశ్యకతకు మాత్రమే ఆశించండి.

**@weknowth827**

దొరికిన దానిపైనున్న ఆశ ఎప్పటికీ తగ్గిపోవడం లేదు. ఒక మనస్సును ఒత్తిడికి గురిచేస్తూ ఇబ్బందులు పెడుతుంటుంది. నెరవేరని ఆశలు ఎప్పటికీ ప్రశాంతతను అందివ్వడం లేదు.

**@little_heartsss**

ఆశలు తగ్గుతున్నకొలదీ ప్రశాంతత పెరుగుతుంటుంది.

**@pithamakal**

ఆశలు నెరవేరకుండా పోతున్నప్పుడు, అప్పుడప్పుడు సన్యాసిలాగ మారిపోతున్నాను.

**@THANIMAI_TWEET**

చేతికి అందనంతదూరంలో నా ఆశలు ఉన్నప్పటికీ, వాటిని ఎగురుకుంటూ పట్టుకునే ధైర్యం నాలో ఉంది... అదే ఆత్మవిశ్వాసం!


**@queen_tweets27**

మనస్సు ఒక స్మశానవాటిక వంటిది. అక్కడ ప్రతిరోజూ పలు ఆశలు పాతిపెట్టబడుతున్నాయి. ●


RAMRAJ
LITTLE STARS
KIDS DHOTIS • PYJAMA • PANCHAKACHAM
SCAN QR CODE FOR STORE LOCATION
Available at Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in




Available at Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in


RAMRAJ
SHIRTINGS & SUITINGS
COTTON • LINEN • TRADITIONAL
A weave of Comfort
and Confidence
Crafted for Distinction
Crafted for Comfort,
Tailored for Confidence.
SCAN QR CODE
FOR STORE LOCATION
Available at Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in



Available at Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in



# మంచి ఆశ తగని పేరాశ!

'గోడను విక్రయించి చిత్రపటాన్ని కొనకూడదు' అని అంటుంటారు. ఆశను గురించి కూడ ఈవిధంగా కొన్ని కవితలు, పాటలు ఉన్నాయి. 'నిద్రను విక్రయించి ఒక మంచాన్ని కొనాలని ఆశ... గేలాన్ని విక్రయించి చేపలను కొనాలని ఆశ... నాలుకను అమ్మి తేనెను కొని, నీటిని అమ్మి దాహాన్ని కొని, పువ్వులను అమ్మి వాసనలను కొని, తల్లిని అమ్మి ప్రేమానుబంధాలను కొని, తాళం బుర్రను అమ్మి తాళంచెవిని కొనాలనుకునే విపరీతమైన ఆశే ఆశ'అనే కవిత మనుషులలో తలెత్తుతుండే ఆశల లక్షణాలను వివరిస్తోంది.

పేరాశలో మూడు స్థితులు ఉన్నాయి. మొదటి స్థితి, ఒక వస్తువును కొనాలని అనుకోవడం. రెండవ స్థితి, ఆ వస్తువు ఎప్పుడూ మన దగ్గరే ఉండాలని అనుకోవడం. మూడవ స్థితి, అది లేకపోతే మనం జీవించలేమనే స్థాయికి తీవ్రంగా ఆలోచించడం. ఇటువంటి ఆశ మనిషికి బద్ధశత్రువు. మంచి ఆశలను గురించి తలుచుకుంటున్నప్పుడు, 'ఈ ఆశ ఏదో ఒకరోజు నిజమవుతుంది'అనే నమ్మకంతో కృషి చేసేందుకు కుదురుతుంది. ఇక పేరాశలు అయితే, 'ఈ ఆశ నెరవేరకపోతే, నాకు మనశ్శాంతి ఉండదు'అనే స్థాయికి మార్చేస్తుంటాయి.

**పేరాశలను కనిపెట్టి వాటిని మనస్సులోనుంచి తరిమివేసేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి :**

- ఒకచెట్టును నరికేందుకు ముందు, దాని కొమ్మలను నరకాలి. ఆ తరువాత చెట్టును పూర్తిగా నరికివేయడం సులభం. అదేవిధంగా ఆశ అనే చెట్టు కొమ్మలైన ఇష్టాయిష్టాలను నరికివేయాలి.
- దైవభక్తి గలవారు, 'మనకు ఏం కావాలో, వాటన్నింటినీ ఆ భగవంతుడే అందిస్తాడు'అంటూ దేవునికే అప్పగించి, పేరాశలను వదిలేయవచ్చు. 'మనకు ఏది మంచిదో, అది తప్పకుండా జరుగుతుంది' అని భావిస్తూ, పేరాశలను వదిలేయవచ్చు.
- పిడివాదగుణంతో ఉంటుండేవారి మనస్సులలో పేరాశలు అధికంగా ఉంటుంటాయి. 'వద్దు, కావాలి'అనే విషయాలలో పిడివాదంతో ఉండకూడదు. ఒక్కొక్కదాని ఫలితాలను తెలుసుకుని కార్యనిర్వహణ చేయాలి.
- ఒక ఇంటికి వచ్చిన అతిథి, ఆ ఇంటి విషయాలకు సంబంధించి అంటీఅంటనట్లుగా ఉండటం జరుగుతుంటుంది. ఆశలకు సంబంధించిన విషయాలలో కూడ ఈవిధముగానే ఉండాలి. ఆశకు బానిసగా మారిపోకుండా, దానికి దూరముగా ఉంటూ పరిశీలించండి. అప్పుడే అది 'సరైనదా, సరైనది కాదా' అనే విషయం అర్థమవుతుంటుంది. ఆ స్పష్టత, ఆశలకు బానిసగా మారిపోకుండా తగిన మార్గదర్శకాలను సూచిస్తుంటుంది.
- మనకు ఏమి లభించాలో, అదే లభిస్తుందనే నమ్మకాన్ని కలిగివుండండి. 'ఖచ్చితంగా ఇది కావాలి'అంటూ మంకుపట్టు పడితే ఎదురయ్యే సమస్యలను గురించి ఆలోచించి చూడండి. పేరాశను కూకటివేరులతో పీకేయండి. పేరాశలే మన పురోగతికి అప్పుడప్పుడు అడ్డుపడుతుంటాయి. 'నాకు ఇది కావాలి, ఇది అవసరం లేదు'అనే విషయంలో స్పష్టతను కలిగివుండండి.
- మనస్సులో ఒక ఆశ తలెత్తుతుంది. దాని వెంటపడితే మనకు మంచి జరుగుతుందా లేక సమస్యలే మిగులుతాయా అనే విషయాన్ని అంచనా వేయండి. చివరగా మనకు సంతోషాన్ని అందించే ఆశలను మాత్రమే వెంబడించండి.
- కారును నడపటమే తెలియని వ్యక్తి, కారు రేస్‌లో గెలవాలని అనుకున్నట్లుగా, ఈరోజు మన చేతుల్లోలేని ఒక విషయాన్ని గురించి ఆశించడం అబద్ధం. మన సాధించలేమని సందేహం తలెత్తుతుండే ఏ ఆశను అయినప్పటికీ, దూరంగా తరిమివేయడం ఉత్తమం. ●


# ఆశకు ఏమి కావాలి?

తత్త్వవేత్త సోక్రటీజ్‌ను కలిసేందుకు ఓ యువకుడు వచ్చాడు. ''నేను జీవితములో సాధించాలని అనుకుంటున్నాను. అదే నా ఆశ. అందుకు తగిన జ్ఞాన సంపద, ప్రతిభాపాటవాలు, శక్తియుక్తులు నాకు ఏవిధముగా లభిస్తాయి?''అని అడిగాడు.

సోక్రటీజ్ ప్రశాంతంగా ఆ యువకుని వైపుకు చూసి, ''నాతోపాటు రా''అని చెప్పి, నడవడము మొదలు పెట్టాడు. ఆయనను సదరు యువకుడు అనుసరించాడు. ఆ గ్రామం సరిహద్దులలోనున్న చెరువును చేరుకున్న సోక్రటీజ్, చెరువులోకి దిగి నడువసాగాడు. ఆ యువకుడు కూడ వెనుక నడుస్తూ వచ్చాడు.

మెడలోతు వరకు నీళ్ళల్లోకి దిగిన సోక్రటీజ్, అకస్మాత్తుగా ఆ యువకుడి గొంతును పట్టుకుని, అతని తలను నీళ్ళల్లో ముంచేశాడు. ఈ విషయాన్ని ఏమాత్రం ఎదురుచూడని ఆ యువకుడు, శ్వాసించేందుకు నానా తిప్పలు పడ్డాడు. ఎక్కువ నీళ్ళను త్రాగి, తడబడుతూ, చచ్చిపోతామేమోనని భయపడుతూ, చివరి నిముషంలో సోక్రటీజ్ చేతులను నెట్టివేసి, పైకి లేచాడు. వేగంగా చెరువు ఒడ్డుకు చేరుకుని, బాగా శ్వాస తీసుకోవడం మొదలుపెట్టాడు. ఆ యువకుడికి సోక్రటీజ్ తనకు ఏమి బోధించబోతున్నాడనే విషయం అర్థం కాలేదు.


అప్పుడు సోక్రటీజ్ ''నా ఉద్దేశ్యం నిన్ను చంపడం కాదు. అనుభవ పాఠములాగ దీనిని నేర్పించాలని అనుకుంటున్నాను. నీటిలో మునిగిపోయినప్పుడు నీకు ఏది అత్యంత ఆవశ్యకంగా అనిపించింది?'' అంటూ సోక్రటీజ్ అడిగాడు. ''శ్వాస తీసుకోవడం''అని జవాబిచ్చాడు ఆ యువకుడు. ''అదే విధంగా జ్ఞానసంపదను పొందాలని నువ్వు ఆశిస్తే, ఖచ్చితముగా పొందవచ్చు''అని వివరించాడు సోక్రటీజ్.



ఈ జీవితములో మీరు ఏదైనా సాధించాలనుకుంటే శ్వాసలాగ దానిని తలుచుకుంటూ, దానికోసం తగిన కృషి చేయండి. నమ్మకానికంటే, ప్రతిభకంటే, ఆశే పలు సాధనలకు కారణకర్తగా ఉంటోంది. దీనిని తప్పకుండా చేయాలనే ఆశ మనస్సులో తలెత్తినప్పుడు, దానిని సాధించగల మార్గం తెలుస్తుంటుంది. ఆ మార్గములో ముందుకు సాగుతూ, మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు. మంచి ఆశను ఏవిధంగా నెరవేర్చుకోవాలనే మార్గం తెలియకపోవడం వలననే పలువురు ఓడిపోతున్నారు.

కండక్టర్ విజిల్ శబ్దం వినగానే బస్సు ముందుకు కదిలినట్లుగా, ఏదో ఒకటి బయటనుంచి లభించినప్పుడే మనం పురోగమించగలమని పలువురు భావిస్తుంటారు. వేచియుండటంలో అర్థం లేదు. ఇంకొక అవకాశం ఎప్పుడొచ్చి తలుపును తడుతుందనుకుంటూ వేచియుండకుండా, ఇప్పుడు చేతిలోనున్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. మన నిరంతర ప్రయత్నాన్ని చేయడంకంటే ఉత్తమమైన విషయం వేరొకటి లేదు. ఈరోజు మనం ఏమీ చేయకుండా ఊరకనే ఉన్నట్లయితే, రేపటిరోజు అనేది లేదు. రేపటి మనుషులకోసం ఎదురుచూస్తూ ఉండిపోకుండా, నేటి వ్యక్తులతో ఈ రోజును వేడుక చేసుకోండి. రేపటి పనుల యొక్క ఫలితాలకు ఎదురుచూడకుండా, నేటి పనులను చక్కగా చేసి ముగించండి. రేపటి మార్పులపట్ల నమ్మకాన్ని పెంచుకోకుండా, నేటి పరిస్థితులను మార్చేందుకు తగిన ప్రయత్నాలను చేయండి.

ఒక్కొక్క మనిషి యొక్క జీవితం ఒక కథ. దానిని చక్కగా వ్రాసేందుకు తగిన అవకాశం అతనికే లభిస్తోంది. మన యొక్క గతకాలానికంటే భవిష్యత్ కాలాన్ని అత్యుత్తమముగా మార్చేసుకోవాలనేది ఒక్కొక్కరి ఆశగా ఉంటోంది. నేడు మనం ఏ స్థాయిలో ఉన్నామనే విషయాన్ని గురించి ఆలోచించండి. ఈరోజు మనం అత్యుత్తమంగా చేస్తోన్న కృషిని, ఒక వారం ముందుగానే చేసి ఉన్నట్లయితే ఏవిధంగా ఉండేవాళ్ళం? ఆలోచించండి. ఒక నెల ముందు, ఒక సంవత్సరానికి ముందు, ఐదు సంవత్సరాలకు ముందు ఈవిధంగా కృషి చేసినవున్నట్లయితే ఈరోజు మనం ఏ స్థాయిలో ఉండేవాళ్ళం? దీనికి సంబంధించిన జవాబు మనలను వేదనలో ముంచేస్తుంటుంది. ఇంకొన్ని సంవత్సరాల తరువాత ఇదే ప్రశ్నను సంధించుకున్నప్పుడు, ఇటువంటి వేదన ఎదురుపడదు. ఆవిధమైన స్పష్టత ఉంటే చాలు, న్యాయమైన మన ఆశలను నెరవేర్చుతుండే తారకమంత్రం ఇదే.





ఒక గ్రామములో ఇద్దరు సోదరులు ఉన్నారు. అన్న మంచి శారీరక బలం ఉన్నవాడు కనుక, ఇంటి పనులలో తల్లిదండ్రులకు సాయపడుతుంటాడు. చక్కగా భోజనం చేస్తాడు. తమ్ముడు పుట్టినప్పుడే బక్కపలుచనివాడు. నేర్చు కోవడము తనకు కష్టమైనందువలన అన్నింటినీ మెల్లగా చేస్తుంటాడు. ఏ పనిని త్వరితంగా ముగించలేడు.

ఆ గ్రామం ప్రక్కనే ఒక నది ఉంది. అవతలి ఒడ్డు ఎక్కడ ఉన్నదనే విషయం తెలియనంతగా ఒక బ్రహ్మాండ మైన నది. ఆ నదిలో ఈదుతున్నప్పుడు, అన్నదమ్ములిద్దరూ తరుచుగా పోటీపడుతుంటారు. 'ఎవరు ఈదుకుంటూ వెళ్ళి ముందుగా అవతలి ఒడ్డును చేరుకుంటారు?' అనేదే పోటీ. ఈదుతున్నప్పుడు భయంతో ఎవరు ముందుగా బయలు దేరిన చోటుకు వస్తారో, అతను ఓడిపోయినట్లుగా అర్థం. కాబట్టి ఈదడాన్ని మొదలుపెడుతున్నప్పుడే తిరిగి వచ్చేం దుకు తగిన శక్తిని పొదుపు చేసుకోవాలి.

ఒక్కొక్కసారి పోటీ జరుగుతున్నప్పుడు, తమ్ముడే భయ ముతో తిరిగి వచ్చేస్తుంటాడు. కాసేపట్లో అతనికి కాళ్ళు నొప్పులు మొదలవుతుంటాయి. శ్వాసించడం కష్టంగా అని పిస్తుంటుంది. ఒడ్డుకు చేరుకోగానే అతడిని చూసి అన్న హేళనగా నవ్వుతుంటాడు.

చివరగా ఒకసారి వాళ్ళిద్దరి మధ్య పోటీ. ఈసారి తమ్ముడి వదనంలో ఎటువంటి భయాందోళనలు లేవు. కాళ్ళు నొప్పి అంటూ గొణగలేదు. సహజంగా శ్వాసిస్తూ ఈదడం మొదలు పెట్టాడు. ఎలాగైనా తమ్ముడు వెనక్కి తిరుగుతాడని ఎదురు చూసిన అన్నకు విభ్రాంతి.

ఎప్పటికంటే వేగంగా తమ్ముడు ఈదసాగాడు. తమ్ముడి ధైర్యాన్ని చూసిన అన్నకు ఆశ్చర్యంగా అనిపించింది.

అలాగే, అన్న మనస్సులో భయం పొడచూపింది. ''రేయ్! మనం ఎప్పటికంటే ఎక్కువ దూరం వచ్చేశాము. వెనక్కి తిరిగి చూస్తే, మనం బయలుదేరిన ఒడ్డే కనిపించడం లేదు'' అని అరుస్తూ చెప్పాడు. తమ్ముడు నిదానంగా ''ఎందుకు తిరిగి చూస్తున్నావు? అవతలి ఒడ్డును చేరుకోవాలనేదే కదా పోటీ? నువ్వు బయలుదేరిన ఒడ్డు ఎక్కడ వుంటే ఏమి?'' అని అడిగాడు. గతంలో ఉన్నట్లుగా అతని మాటలలో ఏమాత్రం భయానికి సంబంధించిన ఛాయలు కనిపించడం లేదు.

''అది కాదు., కుదరకపోతే తిరిగి వెళ్ళాలి కదా! అందుకే వెనక్కి చూశాను'' అని అన్నాడు అన్న. ''నువ్వు ఓడిపోయావని ఒప్పుకుని వెనక్కి వెళ్తావా?'' అని తమ్ముడు అడగడంతో, అన్నకు రోషం పొంగుకొచ్చింది. ''లేదు'' అని మరలా ఈద సాగాడు. ఈవిధంగా వాదనలతో వాళ్ళిద్దరూ ఈదసాగారు. అన్న మనస్సులో మాత్రం భయాందోళనలు!

ఒక దశలో అన్న భయంతో, ''రేయ్...రా...రా... తిరిగి వెళదాం'' అని అన్నాడు. తమ్ముడు దృఢచిత్తంతో ''కుదరదు. ఇప్పుడు అవతలి ఒడ్డే మనకు దగ్గరగా ఉంది. తిరిగి వెళ్ళడం కంటే, అవతలి ఒడ్డుకు చేరుకోవడమే మంచిది'' అని బదు లిచ్చాడు. భయభ్రాంతుడైపోయిన అన్న, వెనక్కి తిరిగి ఈదు తున్నప్పుడు నీటిలో మునిగిపోయాడు. వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అన్నను కాపాడిన తమ్ముడు, అన్నను వీపుపై మోస్తూ అవతలి ఒడ్డుకు చేరుకున్నాడు.

ఒడ్డుకు చేరుకున్న కాసేపటి తరువాత కళ్ళు తెరిచిన అన్న, ''నువ్వు ఎలాగ సాధించావు?'' అని ప్రశ్నించాడు. ''ఈరోజు నేను తిరిగి వెళ్ళేందుకు తగిన శక్తిని పొదుపు చేసుకోలేదు. ప్రాణాన్ని పణంగా పెట్టి అవతలి ఒడ్డుకు చేరుకోవాలని ఆశ పడ్డాను. అందుకే మానసికంగా అన్నింటినీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను'' అని బదులిచ్చాడు.

మీరు నిర్ణయం తీసుకున్నట్లయితే, ఎటువంటి ఆశ అయిన ప్పటికీ సాధించగలిగిన లక్ష్యముగానే ఉంటుంటుంది. అయితే నిర్ణయం తీసుకోవడమనేది ముఖ్యాతిముఖ్యం. ●

# మానసిక తృప్తి కోసం ఆశించండి!

అమెరికా దేశానికి చెందిన అత్యంత ధనవంతునితో ఒకసారి, ''ఎంత డబ్బు ఉంటే సరిపోతుంది?''అని ప్రశ్నించాడు ఒక తను. ''ప్రస్తుతం నా దగ్గరున్న డబ్బులకంటే అధికమైన డబ్బులు'' అంటూ సదరు ధనవంతుని సమాధానం.

ఫ్రాన్స్ దేశాన్ని పరిపాలించిన రాజు 14 వ లూయీ. ఆరోజుల్లో ఫ్రాన్స్ దేశం ఐరోపా ఖండంలోనే చాలా పెద్ద దేశంగా ఉండేది. ఆయన ఎక్కువకాలంపాటు పరిపాలనను కొనసాగించాడు. దేశం బలంగా ఉండేది. ఆశించినవన్నీ ఆయనకు దొరికేవిధంగా రాజభవనమంతా ఐశ్వర్యవంతంగా ఉండేది. అయినప్పటికీ, ఆయన కొత్త కొత్త చట్టాలను అమలుపరిచాడు. ఇంకా అధికమైన అధికారాలకోసం ఆశపడ్డాడు.

ఈవిధంగా 'ఇంకా...ఇంకా కావాలి'అనే భావనే పలువిధాలైన ఆశలకు పునాదిరాయిగా ఉంటోంది. పెద్ద మనుషులకు పెద్ద పేరాశలు, చిన్న మనుషులకు చిన్న పేరాశలు.


ఒక రాజుకు ఒకవిధమైన అలవాటు. రోజూ ప్రాతఃకాలాన్నే తన రాజభవనం నుంచి బయటకు వస్తున్నప్పుడు, తనకు ఎదురుపడు తుండే మొదటి వ్యక్తి యొక్క ఆశను అడిగి, దానిని నెరవేరుస్తూ ఉంటాడు. ఆవిధంగా తన ప్రజలకు ఏదోవిధంగా సాయపడుతున్న ట్లుగా ఆయనకు మానసిక తృప్తి. ఒకరోజు ఆయన బయటకు వస్తున్న ప్పుడు, భిక్షాటన చేస్తూ జీవిస్తోన్న ఓ సన్యాసి ఎదురుపడ్డాడు. 'సన్యా సికి పెద్దగా ఏం ఆశలు ఉంటాయి? ఏదో ఒక సాధారణమైన కోరికను కోరుకుంటాడు. నేరువేర్చుదాం''అని భావించాడు ఆ రాజు.


సన్యాసికి నమస్కరించి, తన అలవాటును గురించి చెప్పాడు. ''మీ ఆశ ఏమిటో చెప్పండి. నేరువేరుస్తాను''అని చెప్పాడు. అందుకు ఆ సన్యాసి, ''వద్దు మహారాజా! మాట ఇచ్చి ఇరుక్కుపోవద్దు''అని అన్నాడు. అతని మాటలను వినిన రాజుకు కోపం పొంగుకొచ్చింది. ''నేను నెరవేర్చలేనిది ఈ ప్రపంచములో ఉందా? ఇంతకీ మీ ఆశ ఏమిటో చెప్పండి''అని ప్రశ్నించాడు.''సరే, ఇకమీ ఇష్టం''అని చెప్పిన సన్యాసి, తన చేతులలోనున్న భిక్షాపాత్రను చూపించి, ''ఇందులో ఏదైనా దానంగా వేసి, ఈ పాత్రను నింపండి''అని అడిగాడు.

రాజు వెంటనే తన రాజభవనం ఖజానా అధికారిని పిలిచి, ''ఆ పాత్ర నిండుగా నాణేలను పోయండి''అని చెప్పాడు. ఒక దోసెడు నాణేలను ఆ పళ్ళెంలో వేయగానే, అలాగే ఆ భిక్షాపాత్ర స్వీకరించింది. ఇంకా నాణేలను వేస్తున్నప్పటికీ, అలాగే ఆ పాత్ర నాణేలను లోపలకు తీసుకెళుతోంది. అయితే ఎన్ని నాణేలను ఆ పాత్రలో పోసినప్పటికీ, ఆ భిక్షాపాత్ర ఏమాత్రం నిండటం లేదు. మూటలు మూటలుగా నాణే లను తీసుకొచ్చి, ఆ పాత్రలో పోశారు. అయినప్పటికీ, భిక్షాపాత్ర నిండలేదు. ఖజానా అధికారి వివిధ రకాలుగా ఆ భిక్షాపాత్రను నింప డానికి తన వంతు ప్రయత్నాన్ని చేశాడు.

ఒక చిన్న పాత్ర ఈవిధంగా మూటలు మూటలుగా పోస్తోన్న నాణేలను ఎలా స్వీకరిస్తుందనేది అందరికీ విభ్రాంతి. రాజు కూడ తన కళ్ళముందు జరుగుతోన్న తంతును చూస్తూ నమ్మలేకపోతున్నాడు.

రాజభవనం ఖజానా ఖాళీయైపోయింది. ఆ తరువాత బంగారం, వజ్రపు నగలు అంటూ అన్నింటినీ తీసుకొచ్చి ఆ పళ్ళెంలో పెట్టారు. అనంతరం, మహారాణి ఆభరణాలను కూడ తీసుకొచ్చి, ఆ పళ్ళెంలో పెట్టారు. అయినప్పటికీ సదరు భిక్షాపాత్ర నిండలేదు. ఆపైన దానం చేసేందుకు రాజభవనంలో ఏమీ లేదు. ఆ రాజు తన మంత్రులను ఈ విషయానికి సంబంధించి ఏమైనా సలహాలు ఇవ్వమని అడిగాడు. ఆ తంతును చూసిన మంత్రులు చేతులెత్తేశారు.





వచ్చిన వ్యక్తి సాధారణమైన సన్యాసి కాదనే విషయం రాజుకు అర్థమయ్యింది. ఆ సన్యాసి పాదాలపై పడి ప్రణమిల్లిన రాజు, ''నా ఓటమిని ఒప్పుకుంటున్నాను. ఏ ఒక్కరి ఆశను నేను నెరవేర్చలేను'' అని అన్నాడు. ఆ సన్యాసి చిరునవ్వులను చిందించాడు.

అప్పుడు రాజు ''ఎందుకు ఈ పాత్ర నిండటంలేదు?''అంటూ తన సందేహాన్ని అడిగాడు. ''తృప్తి లేకుండా చనిపోయిన పేరాశపరుడైన ఒకరి యొక్క మనస్సుతో ఈ పాత్ర తయారుచేయబడింది. అందుకే ఈ పాత్ర ఇలాగ ఉంది. ఈ ప్రపంచంలోనున్న సంపదను అంతటినీ ఈ పళ్ళెంలో వేసినప్పటికీ, ఇది నిండదు. కలత చెంద వద్దు. అపజయాన్ని ఒప్పుకున్నందుకు మీ సంపద మీకు తిరిగి లభిస్తుంది''అని చెప్పి, ముందుకు సాగిపోయాడు ఆ సన్యాసి.

ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం, కాలక్షేపం, బంధురికం, పరిస్థితులు అంటూ ఏదైనప్పటికీ, అందులో ప్రప్రథమంగా మనం అందుకోవాలని ఆశపడవలసినది మానసిక తృప్తి.

ఒక పనిని చేస్తున్నప్పుడు, ఆ పనిని మానసిక తృప్తి లభించే స్థాయికి చేయండి. ఒక పరిశ్రమను చేస్తున్నప్పుడు, అందులో మీరు ఏది ఉత్పత్తి చేసినప్పటికీ, మీకు మానసిక తృప్తిని అందించేవిధంగా దానిని చేసి, తద్వారా తోటివారికి మానసిక తృప్తిని అందించండి. ఒక కాలక్షేపం అయినప్పటికీ, దానిని అన్యమనస్కంగా చూడవద్దు. అలాగే అందులో మునిగిపోవద్దు. బంధురికాలతో మనసారా మాట్లాడండి. వారిని అలక్ష్యం చేయవద్దు.

ఈవిధంగా అన్నింటినీ తృప్తిగా చేయాలని ఆశపడుతున్నప్పుడు, మీ మనస్సులో ప్రేమాభిమానాలు పొంగిపొర్లుతుంటాయి. వదనంలో వికసిస్తుండే చిరునవ్వులతో రాత్రిపూట ప్రశాంతంగా నిద్రించేందుకు కుదురుతుంది. అదే మీ బలంగా మారిపోతుంటుంది.

జీవితం అనేది పలువురికి ఒక నిరంతర పరుగుపందెంలాగానే ఉంటోంది. చదువు వెనుక, ఉద్యోగం వెనుక, డబ్బు వెనుక, విజయం వెనుక, కీర్తిప్రతిష్ఠలు వెనుక పరుగులు పెడుతుండే ఒక ప్రయాణమే జీవితం. ఈ పయనంలో ఏదో ఒక స్థాయిలో తృప్తిని పొందనివారు, వరుసగా పరుగులు పెడుతూ, అలసిపోతుంటారు.

ఈ పరుగులు మాత్రమే ప్రధానమని భావిస్తుండే కొందరు, జీవితంలోని మిగతా అనుభవాలను అన్నింటినీ కోల్పోతున్నారు. పిల్లల ప్రేమాభిమానాలు, బంధువుల అక్కర, స్నేహితుల ఆప్యాయత అంటూ ఏదీ లభించకుండా జీవించడమనేది అబద్ధం కదా? ఏదో ఒక స్థాయిలో తృప్తి చెంది, అందరినీ తిరిగి చూడాలి. ఇతరులచే మనం ఏవిధంగా గౌరవించబడాలని భావిస్తుంటామో, అదేవిధంగా మనం కూడ ఎదుటివారిని గౌరవించాలనేది నిజం.

ఎవరో ఒక స్నేహితుడు సమస్యలలో చిక్కుకుని నానాఅవస్థలు పడుతున్నప్పుడు, దానికి తగిన పరిష్కారం కోసం పిలువబడుతుండే వారి పట్టికలో ప్రథమస్థానంలో మీరు ఉండేందుకు ప్రయత్నించండి. ఆప్తమిత్రుడు శోకసముద్రంలో మునిగిపోతున్నప్పుడు, ఆదరణతో అతని భుజాలను తట్టే వ్యక్తిగా మీరు ఉండాలి. ఏమాత్రం పరిచయం లేని వ్యక్తి అయినప్పటికీ, అతనికి మీ యొక్క సాయం అవసమవుతున్నప్పుడు, తగిన సాయాన్ని చేసే వ్యక్తిగా మీరు ఉన్నట్లయితే, బాగుంటుంది. ఇటువంటి చర్యల ద్వారా లభిస్తుండే తృప్తి, మీ యొక్క ఆశలను సరిచేస్తుంటాయి. మంచి స్నేహితునిగా, మంచి బంధువుగా, ఆత్మీయమైన జీవిత సహచరిగా, ప్రేమాభిమానాలను కురిపించే తల్లిదండ్రులుగా, ప్రతిభావంతమైన ఉద్యోగిగా, నిజాయితీపరుడైన పారిశ్రామికవేత్తగా, వాడకందారుల క్షేమాన్ని కోరుకునే వ్యాపారిగా... ఈ విధంగా మనం ఆశించే స్థాయిలు ఎన్నెన్నో. వీటన్నింటిలో మానసిక తృప్తిని పొందడమనేదే అత్యుత్తమమైన విషయం. మానసిక తృప్తిని పొందినప్పుడు విజయవంతగా ముందుకు సాగుతుంటాము. ●

## ఆశ అందిస్తుండే నొప్పి!

**ఆ**శను చాలామటుకు సంతోషముతో కలగలిపే మాట్లాడుతుంటాము. ఆశలను గురించిన ఊహలే మనకు సంతోషాన్ని అందిస్తుంటాయి. కానీ, ఆశ అందించే నొప్పి దారుణమైనది. నిరాశలు ఎప్పుడూ ఈవిధంగానే ఉంటుంటాయి. మీ చిన్నారికి ఐస్‌క్రీమ్‌ను కొనిస్తానని చెబుతున్నారు. వెంటనే ఆ చిన్నారి ఎదురుచూపు రెండింతలుగా పెరుగుతుంటుంది. సదరు ఐస్‌క్రీమ్ తీయనైన రుచిని, ఆ చిన్నారి ఊహించుకుంటూ ఆశ పడటం జరుగుతుంటుంది. కొన్ని నిముషాలలో మీ మనస్సు మారిపోతుంటుంది. ''ఇప్పుడు ఐస్‌క్రీమ్ తింటే జలుబు చేస్తుంది బుజ్జీ. ఇంకొక రోజు తిందాము''అని చెబుతుంటారు. వెంటనే ఆ చిన్నారి కాళ్ళను, చేతులను ఆడిస్తూ, ఏడ్వటం జరుగుతుంటుంది. నెరవేరని ఆశ అందిస్తోన్న ఏమరుపాటుకు చెందిన నొప్పి అది.

మీరు ఐస్‌క్రీమ్‌ను కొనిస్తానని చెప్పేందుకు ముందు వరకు, చిన్నారికి ఆ ఎదురుచూపు లేదు. ఏమరుపాటుకు గురైనప్పుడు, 'నేను అడిగానా? ఆయనే కొనిస్తానని అన్నారు. అందుకే ఆయన కొనిస్తాడని ఎదురుచూశాను. ఇప్పుడు కుదరదని అంటున్నారు. చెప్పాలంటే, మనం కోల్పోయేది ఏముంది?'అనే స్పష్టత ఆ చిన్నారి మనస్సులో ఉన్నట్లయితే, ఏమరుపాటుకు గురవడం జరుగదు. ఆశలను ఈవిధమైన స్పష్టతతో ఎదుర్కోవాలి.

## ఆశలను వదిలేయవద్దు!



**అ**భివృద్ధి పథంవైపు పురోగమించలేనివారు, అభివృద్ధిని ఏమాత్రం ఆశించనివారు కొన్ని తత్వాలను మాట్లాడుతూ ఆశలను వదిలేసుకోవాలని భావిస్తుంటారు. ''కోటానుకోట్ల డబ్బులను సంపాయించినప్పటికీ, బంగారాన్ని, వజ్రాలను పళ్ళెంలో వేసుకుని తినేందుకు కుదురుతుందా? అందరిలాగ నాలుగు ఇడ్లీలను మాత్రమే తినగలుగుతుంటాము కదా! అందుకోసం రేయింబవళ్ళు కష్టపడుతూ ఎందుకు సంపాయించాలి?''అంటూ కొంతమంది వాదిస్తుంటారు. ఇంకొంతమంది ''ఎక్కువ డబ్బులను, ఆస్తిని కూడబెడితే సమస్యలే. ఆదాయపు పన్ను శాఖ గొడవలు ఒక ప్రక్కన, ఏ సమయంలో ఎటువైపు నుంచి నష్టం వస్తుందేమోననే ఆందోళన ఇంకొక ప్రక్కన గందరగోళం చేస్తుంటాయి. నిద్ర పట్టదు. ప్రస్తుతం నేను ప్రశాంతంగా ఉన్నాను. నాకిది చాలు''అంటూ తమ యొక్క ఆర్థిక సమస్యలను కూడ ఒక ప్రక్కకు నెట్టి మాట్లాడుతుంటారు.

'మానసిక తృప్తిని పొందడం కంటే ఒక పెద్ద ఐశ్వర్య సంపంద వేరొకటి లేదు'అని చెబుతుంటారు ఈ వ్యక్తులు. అభివృద్ధి చెందేందుకు పలు అవకాశాలు కన్నులముందు ఉన్నప్పటికీ, అన్నింటినీ ప్రక్కకు నెట్టి, ఈవిధంగా ఉండిపోతుండటం సరైనది కాదు. ''నేను అభివృద్ధిని సాధించగలను. నేను అభివృద్ధి చెందితే, నా ద్వారా పలువురు అభివృద్ధి చెందుతారు. ఈ సమాజానికి నేను అందించేది ఇదే''అంటూ ఆశించేవారిలో ఏ ఒక్కరూ కూడ అభివృద్ధి చెందకుండా ఉండిపోవడం లేదు.

## ఈవిధమైన ఆశలు వద్దు!

**మ**నం ఆశించి చేస్తుండే కొన్ని పనులే పలువురిని సందిగ్ధతలోకి నెట్టివేస్తుంటాయి. మన పురోగతికి, ఇతరులతో కలగలసిపోయేందుకు అడ్డుపడుతుండే ఈ క్రింది ఆశలను వదిలేయండి.

- ముఖ్యమైన పనులను చేయవలసివుండగా, వాటిని ప్రక్కన పెట్టి కాలక్షేప కార్యక్రమాలలో మునిగిపోతుండటం.
- మనకు పోషకాలను, ఆరోగ్యాన్ని అందివ్వకుండా, కేవలం రుచికరంగా ఉంటుండే ప్రమాదకరమైన ఆహార పదార్థాలను తినడం.
- ఇతరులను గురించి చాడీలను చెప్పడం, పరుష పదజాలంతో విమర్శలు చేయడం.
- చేతుల్లో తగినంత డబ్బులు లేకపోయినప్పటికీ, మన స్థాయికి మించిన వస్తువులను అప్పు చేసైనా కొనడం.
- అబద్ధాలను మాట్లాడుతూ, పొగడ్తల వర్షాన్ని కురిపిస్తూ లొంగదీసుకుంటుండే మోసగాళ్ళను నమ్మడం.
- చట్టాలను పాటించకపోవడం, అవినీతి పనులకు ఆదరణ చూపించడం.
- అబద్ధలతో కూడిన విషయాలను నమ్మడం, ఆ యా విషయాలను ఇతరులకు చేరవేయడం.

ఈ ఏడు విషయాలు ఒకరికి సంతోషాన్ని అందించవచ్చు; కానీ అవి మంచి పేరును ధ్వంసం చేస్తుంటాయి.



## బాగా ఆశించండి!

'**మీ**రు జీవితంలో ఏవిధంగా ఎదగాలనుకునే విషయాన్ని మీ మనస్సు కోరుకుంటుంటుంది. మీ మనస్సు చెప్పే విషయాలను వింటూ ఆవిధంగా కార్యనిర్వహణ చేయండి'అని చెప్పాడు ఆపిల్ సంస్థ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్. 'ఆకలితో ఉండండి, అమాయకంగా మాట్లాడండి'అంటూ రెండు మంత్రాలను చెప్పాడాయన. ఆవిధంగా ఉన్నప్పుడే కొత్త కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆశ తలెత్తుతూ ఉంటుంది. ఆవిధంగా నేర్చుకుంటున్నప్పుడు పెద్ద పెద్ద కలలను కనడం జరుగుతుంటుంది. దేనినైనా పెద్దగా చేయాలనే ఆశ కలుగు తుంటుంది. ''మన ప్రాణాన్ని అర్పించి, దీనిని సాధించాలనే భావోద్వే గాన్ని రేకెత్తిస్తూ ఉండే ఆశలను కార్యనిర్వహణలోకి తెచ్చేందుకు ప్రయత్నించండి''అని చెప్పాడు స్టీవ్ జాబ్స్.

## సంతోషాన్ని అందించే ఆశలు!

**పు**రాతన కాలపు ఈజిప్ట్ ప్రజలకు ఒక నమ్మకం ఉంటుండేది. మరణాన్ని చేరుకున్నవారు పైకి వెళ్తున్నప్పుడు, స్వర్గలోకం ద్వారం దగ్గర సదరు వ్యక్తులను రెండు ప్రశ్నలు ప్రశ్నించబడుతుంటాయట.

ఆ ప్రశ్నలకు వారు చెప్పే జవాబులే, వారు స్వర్గలోకంలోకి ప్రవేశించేం దుకు అర్హులా? కాదా? అనే విషయాన్ని తీర్మానించబడుతుందట.

'నువ్వు, నీ జీవితంలో సంతోషాన్ని చూశావా?',


'నీ జీవితం ఇతరులకు సంతోషాన్ని అందించిందా?'అనేవే ఆ రెండు ప్రశ్నలు.

మనం ఏవిధంగా ఆశపడాలనే విషయానికి సంబంధించి ఈ ప్రశ్నలు మార్గదర్శకాలుగా ఉంటున్నాయి. మనకు, ఎదుటివారికి సంతోషాన్ని అందించే విషయాలను మాత్రమే ఆశించుదాము.

## చెప్పకుండా వెళ్ళిపోయిన ఆశలు!

**మ**నమందరము పలువిధాలైన ఆశలతో జీవిస్తున్నాము. కొన్నిసార్లు సదరు ఆశలలో ఒకటి నెరవేరి నప్పుడు, 'దీనికోసమే కదా ఆశించాను. నా ఆశ నెరవేరింది'అంటూ సదరు ఆశను గురించి బహిరంగముగా చెబుతుంటాము. అయితే 'వీటిని గురించి చెబితే, అందరూ ఎగతాళి చేస్తారు' అనుకుంటూ సిగ్గుతో పలు ఆశలను గురించి ఏ ఒక్కరికీ చెప్పడం లేదన్నది నిజం. ఆప్తమిత్రులు, దగ్గరి బంధువులకు కూడ చెప్పాలనుకుని చెప్ప కుండా ఉంటున్న ఆశలు ఒక్కొక్కరి మనస్సులో ఉంటుంటాయి.

బాల్యప్రాయంలో ఊయలలో ఊగుతుంటాము. జారుడుబండపై నుంచి క్రిందికి జారుతుంటాము. వయస్సు పైబడిన తరువాత ఏదైనా ఒక ఉద్యానవనంలో వాటిని చూసినప్పుడు ఆడుకోవాలనే ఆశ తలెత్తుతుంటుంది. 'ఎదుటివారు ఎగతాళి చేయవచ్చు'అనే భావనతో మౌనంగా ముందుకు నడుచుకుంటూ వెళుతుంటాము. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా మనకు సంతోషానం దాలు లభించేవిధంగా ఉన్నట్లయితే, సదరు ఆశలను నెరవేర్చుకోవలసినదే! కాబట్టి ఎదుటివారిని గురించిన ఆలోచనే వద్దు. మీ యొక్క చిన్న చిన్న ఆశలను నెరవేర్చు కునేందుకు ప్రయత్నించండి. ●



**ఒక చిన్నారిని బొమ్మల దుకాణానికి పిలుచుకుని వెళితే, అక్కడున్న బొమ్మలన్నీ తనకు కావాలని అడుగుతుంది. తనకు ఎన్ని బొమ్మలు చాలు అనే లెక్క, ఆ చిన్నారికి తెలియదు. కాబట్టి ఆ చిన్నారి ఆశలకు హద్దులే ఉండవు.**

# ఆశలు పెరుగుతాయి!



పెద్దయిన తరువాత ఈ హద్దును అందరూ పెంచుకుంటున్నారు. ఆహారాన్ని ఆస్వాదిస్తూ తింటుండే ఒకతను, ఒక మంచి భోజనశాలలో తినుబండారాల పట్టిక అట్ట (మెనూకార్డు) ను చూడగానే, వివిధ రకాలైన ఆహార పదార్థాలను ఆర్డర్ చేయాలని ఆశపడుతుంటాడు. అయితే, మనం ఇంతమాత్రమే తినగలమనే విషయం తెలిసినందువలన, అందుకు తగినవిధముగా మంచి రుచికరమైన పదార్థాలనే ఎంచుకుని తింటుంటాడు. నగల దుకాణానికి చేరుకున్న ఓ మహిళ, అక్కడున్న నగలు అన్నింటినీ ఆశతో ధరించి చూస్తుంది. చాలా నగలను కొనుక్కోవాలని ఆశపడుతుంది. వాటి యొక్క ధరలే ఆమె ఆశను అడ్డుకుంటుంటాయి.

మండుతోన్న పొయ్యిలో కట్టెలను వేస్తూ వున్నట్లయితే, ఆ పొయ్యిలో మంటలు మండుతూనేవుంటాయి. ఆవిధంగా ఒక్కొక్కరి జీవితములో కొత్త కొత్త ఆశలు వేలసంఖ్యలో రేకెత్తుతుంటాయి. ప్రతిరోజూ మనస్సులో తలెత్తుతూ ఉండే ఆశలను ఒక నోటుపుస్తకంలో వ్రాయడాన్ని మొదలుపెడితే, ప్రపంచములోనే అదొక పెద్ద పుస్తకములాగ ఉంటుంది.

ఆవిధంగా వ్రాసిన విషయాలను కొన్ని నెలల తరువాత చదివి చూసినట్లయితే, ఒక విషయం అర్థమవుతుంది. అందులోని పలు ఆశలు అబద్ధమైనవిగానే ఉంటుంటాయి. నిజం చెప్పాలంటే, మనం సంతోషంగా జీవించేందుకు ఇన్ని విషయాలు అక్కర్లేదు. ఒక మామిడిచెట్టుకు ఒక్కొక్క సంవత్సరం కొత్తగా కాయలు కాస్తూ గాలికి ఆడుతున్నట్లుగా, ఆశలనేవి కూడ వరుసగా వస్తూనే వుంటాయి. అవి ఎప్పటికీ ముదిరిపోవడం లేదు.

ఈ ప్రపంచంలోనే అత్యంత వేగంగా పయనిస్తుండే రాకెట్‌కంటే అత్యంత వేగంగా ఆలోచిస్తుండేది మనిషి యొక్క మనస్సే. సదరు ఆలోచనలలో ఆశలు ఒక భాగంగా ఉంటుంటాయి. ఒకరోజులో ఒకరి యొక్క మనస్సులో తలెత్తుతుండే ఆశలన్నీ నెరవేరుతుంటాయని అనుకుందాము. వాటి ఫలితాలు విపరీతంగా ఉంటాయి.

ఉదయాన్నే ఒకతను ఆలస్యంగా నిద్ర లేస్తున్నాడు. అలారమ్ మోతలు కూడ అతనికి వినిపించలేదు. బయలుదేరడము ఆలస్యమవడం

వలన అతడిని ఆందోళన పట్టి పీడిస్తోంది. 'ఈ అలారమ్ కేవలం శబ్దం చేయడమే కాకుండా, మన నెత్తిపై ఒక మొట్టికాయను వేసి నిద్ర లేపి ఉండొచ్చు'అంటూ ఆశించాడు. అలారమ్ మ్రోగినప్పటికీ, నిద్ర లేవనివారి తలలపై ఆ అలారమ్ మొట్టికాయలను వేస్తే విపరీతమైన పరిణామం ఏర్పడుతుంటుంది కదా!

ఆలస్యంగా బయలుదేరి ట్రాఫిక్ రద్దీలో చిక్కుకుపోయిన అతను, 'ఈ మోటార్ సైకిల్‌కు ఎగిరే శక్తి ఉన్నట్లయితే, త్వరగా కార్యాలయానికి చేరుకోవచ్చు కదా?'అంటూ ఆశించాడు. అటువంటి పరిస్థితిని ఒక్కసారి ఊహించి చూడండి...రహదారిలో వాహనాలు అడ్డదిడ్డంగా నడుపబడుతున్నట్లుగా, ఆకాశంలో కూడ అడ్డదిడ్డంగా ఎగురుతూ ఉంటాయి. నేలపై రహదారి ఒక స్థాయిలోనే ఉంటుంది. పద్ధతి ప్రకారం నడిపేందుకు సిగ్నల్స్ ఉంటుంటాయి. రహదారిలో ట్రాఫిక్ పోలీసు ఉంటాడు. ఆకాశంలో ఆవిధముగా లేకపోతే, ఒక్కొక్కరు వాళ్ళకు ఇష్టమైన దిశలో వెళుతూ, అక్కడ లెక్కలేనన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

అకస్మాత్తుగా వాన కురుస్తున్నట్లయితే, ఇంట్లో కూర్చుని, కిటికీలో నుంచి చూస్తూ ఆనందిస్తుండే ఒకతను, ఆ వాన ఇంకొంచెంసేపు బాగా కురవాలని ఆశిస్తుంటాడు. వానలో తడవకుండా ఉండేందుకు, తన మోటారుసైకిల్‌ను ఒక ప్రక్కనే పెట్టి, బస్టాండులో నిలబడిన ఒకతను, 'ఈ వాన రాత్రిపూట కురిస్తే ఏమి?'అని భావిస్తుంటాడు. ప్రకృతిమాత ఆ మాటలను వింటే సందిగ్ధతకు లోనవుతుంది. ఎండాకాలంలో తమ ఊరు ఊటీ, సిమ్లా లాగ మారిపోవాలని కొంతమంది ఆశపడుతుంటారు. ఆవిధంగా మారిపోయినట్లయితే, ప్రకృతియొక్క సమస్థితి మారిపోతుంది కదా!

చాలా సాధారణమైన ఇంట్లో నివసిస్తుండే ఒకతను, దృశ్య శ్రవణ యంత్ర ప్రకటనలలో వస్తుండే ఆధునిక వసతి సౌకర్యాలతో కూడిన స్నానాలగదిని చూసి, 'మన స్నానాలగది కూడ ఈవిధంగా ఆధునికముగా మారితే ఎంత బాగుంటుంది?'అని ఆశిస్తుంటాడు. ఆవిధంగా మారిపోయినట్లయితే, అతని ఇంట్లో స్నానాలగది మాత్రమే పెద్దగది లాగ ఉంటుంది.

ఒక చలనచిత్రము పాట దృశ్యీకరణలో స్విట్జర్లాండ్ మంచు కొండలపై కథానాయకుడు, కథానాయిక నాట్యం చేయడాన్ని చూసి, 'మనం కుటుంబంతోపాటు ఆ మంచుకొండపై ఆడుతూ పాడుతూ ఉన్నట్లయితే, ఎంత బాగుంటుంది'అంటూ పలువురు ఆశపడుతుంటారు. ఆ తదనంత దృశ్యంలో దుబాయ్‌లోనున్న ఓ షాపింగ్ మాల్ కనబడినట్లయితే, 'అక్కడకు మనం వెళ్ళలేదే, అక్కడకు వెళితే ఎంత బాగుంటుంది'అని ఆశపడుతుంటారు. ఈవిధంగా ఆశించడములో తప్పు లేదు. అయితే, వాటి వెనుకనున్న వాస్తవికతను అవగతం చేసుకోవాలి. ఎందుకంటే, ఈ ఆశలు నెరవేరినట్లయితే, వీసా లేకుండా దేశంలో ప్రవేశించినందుకు, అతను కుటుంబంతోపాటు చెఱసాలకు వెళ్ళడం జరుగుతుంది కదా?



''ముప్పై సంవత్సరాలకు ముందు ఇక్కడ ఒక ఎకరం పదివేల రూపాయలకు అమ్ముడుపోయింది. ఇప్పుడు ఐదుకోట్ల రూపాయలను ఇచ్చినప్పటికీ దొరకడం లేదు''అంటూ ఒక స్నేహితుడు తమ ప్రాంతం యొక్క గొప్పదనాన్ని గురించి చెబుతున్నప్పుడు, 'ఆరోజుల్లో ఇక్కడ ఒక ఎకరాన్ని మనం కొనుక్కునివుంటే ఎంత బాగుండేది?' అనే భావన తలెత్తుతుంటుంది. కాలయంత్రంలో మనం వెనక్కి వెళ్ళి, ఈవిధంగా మార్చేయాలనుకునే విషయాలు చాలా ఉంటుంటాయి.

వాస్తవికతకు దగ్గరగా లేని కలలు కష్టాలనే అందిస్తుంటాయి. అర్థంలేని ఆశలు మాటిమాటికీ తలెత్తుతున్నప్పుడు మానసిక ప్రశాంతత కరువైపోతుంటుంది. చాలామటుకు తమవల్లకాని విషయాలనే పలువురు ఆశపడుతుంటారు. సదరు ఆశలు, ఆశలుగానే మిగిలిపోతుంటాయి. ఈవిధంగా పలువిధాలైన ఆశలు మనస్సులో చేరిపోతున్నప్పుడు, 'ఆశపడిన విషయాలను అందుకోలేని జీవితం, ఒక జీవితమా?'అంటూ విరక్తిభావన ఏర్పడుతుంటుంది. తత్ఫలితంగా ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంటుంది. ఆ తరువాత సదరు వ్యక్తులు సాధారణమైన పనులను కూడ సరిగ్గా చేయలేకపోతుంటారు.

దేవుళ్ళకే, వారు ఆశపడిన విషయాలు నెరవేరలేదనే విషయాలను పురాణాలలో చదవడం జరిగింది. కాబట్టి, ఆశలనేవి తలెత్తుతున్నప్పుడు, 'ఇది మన అవసరానికి మించిన విషయం. ఇది లేకపోయినప్పటికీ మనం సంతోషంగా జీవించగలము. ఇంతకంటే ముఖ్యమైన పనులు మనకున్నాయి'అనే విషయాన్ని అవగతం చేసుకుని, సదరు ఆశలను ఒకప్రక్కన పెట్టేయాలి.

పేరాశలు పెరుగుతూనే వుంటాయి. అయితే, దీపాన్ని చుడుతుండే పురుగులాగ సదరు ఆశలను చుడుతూ మనం కాలాన్ని వృథా చేయకూడదు. ఈ విషయంలో స్పష్టత ఉండాలి. ●

# ఆశ సూక్తులు!



❖ ఆశకు హద్దులే లేవు. అదే లోకరీతి. ఈ ప్రపంచం రూపొందడానికి వెనుకనున్న కారణం ఆశ.

❖ జీవితంలో సాధించాలనే ఆశ, మిమ్ములను ఇతరుల నుంచి విభిన్నంగా చూపిస్తుంటుంది.

❖ మీ యొక్క న్యాయమైన ఆశలన్నీ కార్యారూపాన్ని దాల్చితే, మీ కలలన్నీ నిజమవడాన్ని కళ్ళారా చూడవచ్చు.

❖ అన్ని విధాలైన సాధనలకు శ్రీకారం, ఎవరో ఒక వ్యక్తి యొక్క ఆశే. కేవలం నమ్మకాలు, కోరికలు వంటివి దేనిని మార్చడం లేదు.

❖ ఎప్పుడూ ఏదో ఒక ఉపయుక్తమైన విషయాన్ని నేర్చుకునేందుకు ఆశించండి.

❖ మీ యొక్క ఆశ బలమైనదిగా ఉంటున్నప్పుడు, దానిని సాధించగల ప్రోత్సాహం లభిస్తుంటుంది. ప్రోత్సాహం అధికంగా లభించినప్పుడు సాధన కూడ పెద్దదిగా ఉంటుంది.

❖ ఆశలు దారుణమైనవి కాదు. పేరాశలకు బానిసగా మారిపోవడమే దారుణమైన విషయం.

❖ అర్హతకు మించి ఆశించకూడదనే విషయం నిజమే. అయితే మీ అర్హతను ఇతరులు నిర్ణయించకూడదు.

❖ విజయాలను సాధించినవారు 'సాధించాలి' అనే ఆశతోనే ఉన్నత శిఖరాలను అందుకుంటున్నారు. 'ఎదుటివారిని ఓడించాలి' అనే ఆశతో కాదు.

❖ ఏ ప్రయత్నానికి అయినప్పటికీ ఆశే ప్రధాన కారణం. కానీ, ఆశ మాత్రమే చాలదు. దృఢచిత్తంతో కూడిన కార్యనిర్వహణ, నిరంతర కృషి ఉన్నప్పుడు మాత్రమే సాధించేందుకు కుదురుతుంటుంది.

❖ పొలంలో పెరుగుతుండే కలుపుమొక్కలు పైరును బాధిస్తుంటాయి. మనస్సులో తలెత్తుతుండే పేరాశలు మనిషి యొక్క గుణగణాలను బాధిస్తుంటాయి.

❖ పేరాశకు బానిసగా మారిపోయినవారు, ఆశల వెల్లువలో ఇరుక్కుపోతుంటారు. సాలెపురుగు, తను అల్లిన వలలోనే ఉంటున్నట్లుగా సదరు వ్యక్తులు ఇరుక్కుపోతుంటారు.

❖ ఆశలు, భావోద్వేగాలు, తెలివితేటలు...ఈ మూడు మనుషుల యొక్క నడవడికను తీర్మానిస్తుంటాయి.

❖ 'పురోగమించాలి' అనే ఆశ ఒకప్రక్కన, 'జీవితాన్ని ఆస్వాదించాలి' అనే ఆశ ఇంకొక ప్రక్క. ఈ రెండింటికి మధ్య ప్రతిరోజూ అల్లాడుతుండటమే జీవితం.

❖ కాలము మనతో ఆటలాడుతోంది. అందువలన మన ఆయుష్షు కరిగిపోతోంది. కానీ, ఆశ యొక్క పట్టుమాత్రం కదలకుండా ఉంటోంది.

❖ మీలో ప్రతిభాపాటవాలు, న్యాయమైన ఆశ ఉన్నట్లయితే, మీరు కోరుకునేది ఏదైనప్పటికీ, మీరు సాధించగలరు.

❖ ఆశలు తగ్గుతున్నప్పుడు, సంతోషం స్థాయి మెల్లమెల్లగా పెరుగుతుంటుంది.

❖ మీ ఆశ ఎంత బలమైనది, మీ కల ఎంత పెద్దది, ఏమరుపాటులను ఏవిధంగా తట్టుకుంటున్నారనే విషయాన్ని అనుసరించే మీ విజయం యొక్క స్థాయి ఉంటుంటుంది.

❖ ఆశించకుండా ఏ ఒక్క మనిషీ, ఏవిధమైన పనిని చేయడం లేదు. ఒక ఆశ అందించే ప్రోద్బలంతో ఆశను నెరవేర్చుకునేందుకు అతను ఏమైనా చేస్తుంటాడు.


❖ ఒక చెట్టును నరికివేసినప్పటికీ, దాని వేరులు చక్కగా ఉంటే, ఆ చెట్టు మరలా చిగురిస్తుంటుంది. అదేవిధంగా తప్పుడు ఆశలు తెగవేయనంతవరకు వ్యథలే మిగులుతుంటాయి.

❖ ఆశకు, సిగ్గు అంటే తెలియదు. మీసాలు నెరిసినప్పటికీ, ఆశలు నెరవడం లేదు.

❖ కష్టాలకు కారణం ఆశే. మనస్సులో ఆశ మొలకెత్తితే సహనం కనబడకుండా మాయమైపోతుంటుంది.

❖ మీ యొక్క మహత్తరమైన కలను ఎలాగైనాసరే, నిజం చేసి చూపించడమే మీరు చేయాల్సిన అత్యుత్తమమైన పని.

❖ జ్ఞానసంపద మీ ఆశకు నేత్రాల వంటివి. మీ ఆత్మకు మార్గదర్శిగా ఉంటుంటుంది.



❖ గెలిచినవారికి, ఓడిపోయినవారికి మధ్య ప్రతిభాపాటవాలలో ఏమంత పెద్ద వ్యత్యాసం లేదు. కోరుకున్న ఒక విషయాన్ని ఏవిధంగానైనా సాధించి తీరాలనే ఆశను కలిగినవారు, ఖచ్చితంగా విజయాన్ని అందుకుంటుంటారు. ఆశలేనివారు ఓడిపోతారు.

❖ ఈ ప్రపంచాన్ని వరుసగా మార్చుతూనే వుండేవి రెండే రెండు భావోద్వేగాలు. ఒకటి, భయం. రెండు, ఆశ.

❖ దేనికీ ఆశపడనివారే, అన్నింటినీ పొందుతూ ఆనందంగా జీవిస్తున్నారు.

❖ జీవితములో పురోగమిస్తూనే ఉండేందుకు కొన్ని కొన్ని ఆశలు తప్పనిసరి.

❖ మనం అందుకోగలిగినవాటికంటే పెద్ద పెద్ద లక్ష్యాలను సాధించాలని నిత్యం ఆశపడుతుండండి.

❖ అపజయాలు మిమ్మల్ని ఓ మూలకు నెట్టేందుకు ఏమాత్రం అనుమతించవద్దు.

❖ మీ దగ్గర లేని విషయాలకోసం ఆశించండి. కానీ, మీ దగ్గరున్న విషయాలను చెడగొట్టుకోవద్దు. ఎందుకంటే, ప్రస్తుతం మీ దగ్గరున్న వాటిలో పలు విషయాలు ఒకప్పుడు మీరు ఆశించినవే.

❖ ఈ ప్రపంచం చాలా చిన్నది. మనుషులు మరీ చిన్నవారు. మనిషి జీవితం మరీ మరీ చిన్నది. వీటన్నింటికంటే పెద్దది, ఆశ.

❖ పెద్ద పెద్ద ఆశలు, వాటిని సాధించి తీరాలనే స్పష్టతలేని మనస్సు, నిద్రిస్తోన్న ఒక అగ్నిపర్వతం వంటిది. అది ఎటువంటి ఫలితాన్ని అందివ్వదు.

❖ విజయాన్ని సాధించాలనుకునే మీ యొక్క ఆశను మరింత పెద్దదిగా మార్చేసుకోండి.

❖ మీరు అందుకోవలసిన విజయాన్ని గురించిన తగిన పథకాలను రూపొందించుకోవడం తప్పనిసరి. ఆ విధమైన స్పష్టత ఉన్నట్లయితే, విజయం తథ్యం.

❖ పిల్లలకు మంచి చదువును అందించండి. న్యాయంగా ఆశపడటం ఎలాగ అనే విషయాన్ని ఆ తదనంతరం పిల్లలు అవగతం చేసుకుంటుంటారు. ●

# ఆశలే మన ప్రేరణశక్తి!

ఒకరు కఠోరశ్రమను చేయకుండా తనకు ఉన్నతస్థాయి, వసతి సౌకర్యాలు కావాలని ఆశపడుతుంటాడు. ఇంకొకతను తనకు ఇవ్వబడిన పనులను మిగతావారికంటే అత్యుత్తమంగా చేస్తుంటాడు. దాని ఫలితాలను గురించి కలత చెందడు. పదోన్నతుల కోసం ఆశించాడు. ఈ రెండవ మనిషికే అవన్నీ లభిస్తుంటాయి.

మన ఒక్కొక్క పని వెనుక ఆశ ఉంది. అదే ప్రేరణశక్తిగా ఉంటూ మన చేత పనులను చేయిస్తుంటుంది. మనం నడవాలని ఆశపడినప్పుడు నడుస్తున్నాం. విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నాము. భోజనం చేయాలనుకున్నప్పుడు భోజనం చేస్తున్నాం. భోజనం చేయకుండా వ్రతం చేయాలనుకున్నప్పుడు పస్తులు ఉంటున్నాము. వసతి సౌకర్యాలకు ఆశపడటం వలన ఉద్యోగాన్ని చేస్తున్నాం. పురోగతికి ఆశపడితే, ఆ పనినే చక్కగా చేస్తున్నాము.

ఆశలు లేకపోతే జీవితమే లేదు. చిన్న విషయమో, పెద్ద విషయమో అన్నింటినీ మనం చేయడానికి ప్రధాన కారణం ఆశే. దేనికోసం ఆశించాలి, ఏ స్థాయికి ఆశించాలనేదే ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే, ఒక్కొక్క ఆశ మనలను వేర్వేరు మార్గాలవైపుకు తీసుకెళుతుంటాయి. మనం చేరుకోవలసిన మార్గం ఏమిటనే విషయంలో అత్యంత శ్రద్ధతో, బుద్ధికుశలతతో ఆ మార్గాన్ని ఎంపిక చేసుకోవాలి.

కష్టాలకు ఏవిధంగా ఆశ కారణమో, అదేవిధంగా సుఖాలకు కూడ ఆశే కారణం. మనం అత్యంత ఇష్టంగా ఆశపడుతుండేదానిని వెదుక్కుంటూ వెళ్ళినప్పుడు మనకు కష్టాలే మిగిలినట్లయితే, ఆ ఆశను వదిలేయాలి. దానిని నెరవేర్చుకోవాలని, సమయాన్ని వెచ్చించడమనేది వృథా ప్రయాస. అందువలన ఎటువంటి ఫలితం ఉండదు.

మన ఆశలు మనకు మంచిచెడులను చేసినట్లుగానే, ఇతరుల ఆశలు కూడ మన జీవితంలో ప్రభావాన్ని చూపిస్తుంటాయి. మనల్ని ద్వేషిస్తుండేవారిలో కొందరు మనం కష్టాలలో మునిగిపోవాలని ఆశిస్తుంటారు. అందుకు తగిన ప్రయత్నాలను కూడ చేస్తుంటారు. అటువంటి ప్రయత్నాలు వాళ్ళకు కూడ కష్టాలను అందిస్తుంటాయనే విషయాన్ని సదరు వ్యక్తులు అవగతం చేసుకోవడం లేదు. ఒకవేళ వారికి అటువంటి కష్టాలు ఎదురైనప్పటికీ, వారు పడుతుండే కష్టాల కంటే, మనం ఎదుర్కొంటుండే కష్టాలే వారికి మనస్సుకు హింసాప్రేమతో (శాడిజం) కూడిన సంతోషాన్ని అందిస్తుంటాయి.

మనలను అభిమానించేవారి ఆశలన్నీ మనకు మంచినే చేస్తుంటాయి. ఏమీ వ్రాయని ఒక తెల్లకాగితంలాగ, ఒక పసిపాపగా పుట్టిన మనలను, అమ్మ యొక్క ఆశే ఒక మంచి మనిషిగా ఎదిగేవిధంగా చేసింది. ఒక్కొక్క స్థాయిలో ప్రేమాభిమానాలను, నీతినియమాలను బోధిస్తూ పెంచటం జరిగింది. నాన్న యొక్క ఆశే బాగా చదువుకునే విధంగా చేసింది. మంచి ఆదాయాన్ని పొందగల స్థాయికి చేరవేసినది. తోబుట్టువులు, అధ్యాపకులు, జీవితసహచరి, బంధుమిత్రులు అంటూ అందిరి యొక్క ఆశలు, ప్రయత్నాలు కలగలసిపోయి మనకు మంచి జీవితాన్ని అందించటం జరిగింది.

మన ఆశలు కూడ ప్రత్యేకమైనవిగా ఉండకూడదు. అవి మనకోసం మాత్రమే ఉండకూడదు. కుటుంబం, తల్లిదండ్రులు, చుట్టుప్రక్కల ఉన్నవారు, మన క్షేమాన్ని కోరేవారు, జీవితంలో మనకు సాయం చేసి, మన అభివృద్ధికి తోడ్పడినవారు అంటూ అందరి యొక్క క్షేమాన్ని కోరుకునే విధంగానే మన కోరికలు ఉంటుండాలి. అటువంటి ఆశలే మనకు ప్రశాంతతను అందిస్తుంటాయి. ●



# పొగడ్తలకు ఆశించండి!



భిక్షాటన చేస్తూ తన జీవితాన్ని నెట్టుకొస్తోన్న ఒకతను, ఊరు సరిహద్దులలోనున్న ఒక మర్రిచెట్టు క్రింద పడుకుని నిద్రపోతున్నాడు. ఆ మార్గంలో వచ్చిన ఒక వ్యాపారి, ఆ చెట్టు క్రింద కూర్చుని భోజనం చేసి, అలసట తీరేందుకు విశ్రాంతి తీసుకుంటున్నాడు. కాసేపటి తరువాత నిద్ర లేచిన భిక్షకుడు, ''మీరెవరు? ఏం చేస్తుంటారు?'' అంటూ వ్యాపారిని ప్రశ్నించాడు.

''నేను సముద్ర తీరానున్న నగరం నుంచి కిరాణాసరుకులను కొని, ఒక్కొక్క ఊరులో తిరుగుతూ అమ్ముతుంటాను. అందులో నాకు కొంత లాభం లభిస్తుంటుంది''అని చెప్పిన వ్యాపారి, ''మీరేం చేస్తుంటారు?''అని బిచ్చగాడిని ప్రశ్నించాడు.

''నేను సముద్ర తీరానున్న ఊరూరా తిరుగుతూ భిక్షమెత్తుతుంటాను. వాళ్ళు తమ ఆహారంలో కొంత భాగాన్ని నాకు భిక్ష వేస్తుంటారు. దానిని తీసుకొచ్చి, ఈవిధంగా ఏదో ఒక చెట్టు క్రింద కూర్చుని తిని, నిద్రపోతూవుంటాను''అని బదులిచ్చాడు బిచ్చగాడు.

''ఎందుకిలా జీవిస్తున్నావు? ఏదో ఒక పనిని చేస్తూ జీవితాన్ని నెట్టుకురావచ్చు కదా? బాగా డబ్బులను సంపాయించవచ్చు. సొంతింటిని కట్టుకోవచ్చు. మంచి బట్టలను ధరించవచ్చు. చక్కని భోజనం చేయవచ్చు''

''ఆవిధంగా చేయడం వలన నేనేమి సాధించబోతున్నాను?''

''ప్రశాంతంగా, సంతోషంగా జీవించవచ్చు కదా?''

అందుకు బిచ్చగాడు, ''ఇప్పుడు నేను అలాగే జీవిస్తున్నానుగా''అని బదులిచ్చాడు.

''వ్యాపారి ఆ బిచ్చగానివైపు పైకి క్రిందికి చూస్తూ, ''నీలాగ ఎదుటివారి శ్రమతో భోజనం, దుస్తులు అంటూ అన్నింటినీ అందుకుంటూ, ఏమీ చేయకుండా సుఖముగా జీవిస్తోన్న వారందరూ ఒక్కసారి ఆలోచించాలి. మీకు అవసరమైన వాటన్నింటినీ ఈ సమాజం అందిస్తోంది. అందుకు బదులుగా మీరు ఈ సమాజానికి ఏం చేస్తున్నారు? నువ్వు విశ్రాంతి తీసుకుంటున్న ఈ నీడను ఇస్తోన్న చెట్టును కూడ ఎవరో ఒకరు నాటడం జరిగింది. నువ్వేం చేశావు?''అని ప్రశ్నించాడు.

ఏ వయస్సులోనున్న మనిషి అయినప్పటికీ, అతను అంగీకారానికీ, పొగడ్తలకు ఆశ పడుతుంటాడు. ఒక చిన్నారి పొగడ్తలకు ఆశించే, సాధనలను చేయడం జరుగుతుంది. ఒక సంస్థకోసం ప్రతిభావంతంగా కృషి చేస్తుండే ఒకరు, అందుకు సంబంధించిన అభినందనలు తనకు లభించాలని ఆశపడుతుంటాడు. ఏ పనిని చేసేవారైనప్పటికీ, తన పనికి తగిన అంగీకారం లభించాలని ఆశిస్తుంటారు. ఒక వైద్యుడు, ఒక సంగీత విద్వాంసుడు, చిత్రకారుడు, రచయిత, ఉపన్యాసకుడు, నటీనటులు, దర్శకులు అంటూ ఎవ్వరూ ఈ విషయానికి అతీతులు కాదు. ప్రేమాభిమానాలతో వంటలు చేసి వడ్డిస్తుండే అమ్మ మనస్సు కూడ పొగడ్తలనే ఆశిస్తుంటుంది. ఒక చిన్న పొగడ్త కూడ ఆమె మనస్సును సంతోషమయం చేస్తుంటుంది.

ఒక్కొక్కరు తమ ప్రతిభాపాటవాలను, అర్హతను, తాము చేస్తోన్న మంచి పనులను, వాటి ప్రతిఫలాలను గురించి తెలుసుకున్నప్పటికీ, వాటిని గురించి ఎదుటివారి నోటి నుంచి వినాలని ఆశపడుతుంటారు. వాళ్ళకు లభిస్తోన్న డబ్బులకంటే ఇదే చాలా పెద్ద విషయంగా వాళ్ళకు అనిపిస్తుంటుంది. 'ఈ సమాజం నన్ను చూస్తోంది. నా ప్రతిభను అంగీకరించి పొగడుతోంది'అనే భావన వారితో మరిన్ని సాధనలను చేయిస్తుంటుంది. సమాజానికి తగిన సేవలను చేయించడం జరుగుతుంటుంది.

సమాజం నుంచి మానసికంగా దూరంగా జరిగిపోకుండా, విడి ద్వీపంలాగ మారిపోకుండా, అందరితో కలగలసిపోతుండాలి. మనలను గుర్తుంచుకునేవిధంగా ఈ సమాజానికి ఉపయుక్తమైన పనులను చేయాలని ఆశించాలి. ●

# ఇది పేరాశా?

ముగ్గురు స్నేహితులు ఒక గుడి ప్రాంగణంలోనున్న అన్నదాన సత్రంలో భోజనాలు చేస్తున్నారు. ఎవరో ఒక ధనవంతుడు, తన చిన్నారి పుట్టినరోజు సందర్భంగా గుడికి వచ్చిన భక్తులందరికీ రుచికరమైన భోజనాన్ని అందించాడు. ''ఈవిధంగా అన్నదానం చేయాలని నేనూ ఆశిస్తుంటాను. అయితే నా దగ్గర డబ్బులు లేవుగా?''అంటూ ఆ ముగ్గురు స్నేహితులలో ఒకతను విచారవదనంతో చెప్పాడు. ''మన చేతులకు కూలిడబ్బులు వచ్చేందుకు ముందుగానే, ఖర్చులు పెరుగుతోన్న పట్టిక చేతుల్లోకి వచ్చేస్తుందిగా?''అని చెప్పాడు రెండవ స్నేహితుడు. ''ఒక్కొక్క నెల అప్పు చేయకుండా, ఇంటి ఖర్చులను సరిచేయలేకపోతున్నాముగా?''అంటూ వేదన చెందాడు మూడవ స్నేహితుడు.

ఈ ముగ్గురి ప్రక్కన కూర్చుని భోజనం చేస్తోన్న ఒక సాధువు, ఈ ముగ్గురిని చూసి నవ్వాడు. ''మీరు అన్నదానం చేయాలనుకోవడం పేరాశ కాదు. అందుకోసం ఈవిధంగా పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఒక గరిటె పంచదారను చీమలకు పెట్టినట్లయితే, కొన్నివేల జీవులకు ఆహారాన్ని అందించిన తృప్తి లభిస్తుంటుంది. దోసిటనిండా బియ్యాన్ని పిచ్చుకలకు పెట్టినప్పటికీ, అది అన్నదానమే. అవిశ ఆకులను పశువులకు పెడితే, అది కూడ అన్నదానమే. ఆశ అనేది ఉత్తమంగా ఉన్నట్లయితే, ఆ దేవుడు తగిన మార్గాన్ని చూపిస్తాడు''అంటూ ముగించాడు ఆ సాధువు.

మంచి ఆశలు ఖచ్చితంగా నేరవేరుతుంటాయి.

## నేర్చుకోవాలనే ఆశ!

దేనినైనా నేర్చుకోవాలనే ఆశ, మనం పుడుతున్నప్పుడే మనతో పాటు పుడుతుంటుంది. లేచి నిలబడి నడవడానికి, పదాలను అర్థం చేసుకుని మాట్లాడేందుకు, ఒక చిన్నారి అందువల్లనే నేర్చుకుంటోంది. ఆ నేర్చుకోవడమనేది మానవజాతిని నాగరికత వైపుకు నడిపించింది.

50 సంవత్సరాల ముందు ఉన్నట్లుగా ఈ ప్రపంచం ప్రస్తుతం లేదు. మనం పయనం చేసే విధానం మారిపోయింది. వేగాతివేగముగా పయనించేందుకు ఎన్ని విమానాలు, రైళ్లు, కారులు వచ్చేసాయి? మన సమాచార పరివర్తన సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందాయి. అనుకున్న క్షణంలో చరవాణి ద్వారా మాట్లాడాలనుకున్న వ్యక్తితో మాట్లాడే సౌకర్యం. చలనచిత్రాలు, దృశ్యశ్రవణ యంత్రాలకంటే విభిన్నమైన కాలక్షేప అవకాశాలు వచ్చేశాయి.

మన యొక్క జీవితాన్ని ఆనందమయంగా, సులభతరముగా మార్చుకునేందుకు అవసరమవుతుండేవాటిని పొందాలని ఆశించండి. మీకు తగిన ప్రశాంతత లభిస్తుంది. ఈ ప్రపంచం మరింత అందంగా కనిపిస్తుంది.





## ఆశలన్నింటినీ వదిలి వేయాలా?

'అన్నివిధాలైన ఆశలను వదిలేశాను' అని ఎవరైనా చెప్పినట్లయితే, అతను అబద్ధం చెబుతున్నాడనేది నిజం. ఆశలన్నింటినీ వదిలేసుకుంటుండే మనుషులంటూ ఉండరు. మనుషులుగా జన్మించిన వారందరి మనస్సులలో ఖచ్చితంగా ఆశలు ఉంటుంటాయి. చిన్నచిన్న ఆశలతో మొదలై, ఎవరితో చెప్పుకోలేని ఆడంబర ఆశల వరకు ఆశలపట్టిక చాలా పెద్దదిగా ఉంటుంది. ఆశలను క్రమబద్ధీకరించుకున్నవారు కూడ ఉన్నారు.

'అత్యంతావశ్యకం, అవసరం, తప్పనిసరి' అంటూ ఆశలను విభజించుకుని సూచించవచ్చు. మన కలల యొక్క కొనసాగింపే ఈ ఆశల యొక్క ఆవిర్భావం. కలలు ఏవిధంగా ముఖ్యమైనవో, అదేవిధంగా ఆశలు కూడ ముఖ్యమైనవి. అత్యంతావశ్యకాలకు తగిన ఆశలు ఋజువర్తనతో కూడినవి. అయితే, పేరాశలు తగదు. ఆతృత, వినాశనం అనే రెండు పదాల అర్థాలను ఆశలే ఎక్కువగా అవగతం చేస్తుంటాయి.



# మనస్సు ఏం చేస్తుంది?

ప్రేమాభిమానాలకు ఆశించనివారు ఉంటారా? మంచి అలవాట్లను ఆశించనివారు ఉంటారా? సంతోషానందాలను కాదనేవారు ఉంటారా? కానీ, ఇవన్నీ 'ఆశలు'అనే పట్టికలోనే వస్తుంటాయి. ఆశలే లేని జీవితం లేదు.

అటువంటి జీవితం ఆసక్తికరంగా ఉండదు.

మీ మనస్సు, మెదడు కలగలసి రూపొందించిన కోరికలే 'ఆశలు'అనే పట్టికలో చేరుతుంటాయి. ఆ పట్టిక ఎప్పుడూ సాగుతూనే ఉంటుంది.

పరిపక్వతతోనున్న మనస్సు వాటిని అదుపులో పెట్టి, అనవసరమైన ఆశలను బహిష్కరిస్తుంటుంది. నెరవేరని ఆశలను తలుచుకుంటూ కలత చెందకుండా ఉండటం కూడ తెలుసు. అటువంటి మనస్సు కావాలనుకోవడమే ఒక్కొక్కరి ఆశగా ఉండాలి.





# దేనికోసం ఆశించాలి?

జీవిత నియమాలను గురించి ప్రసంగం చేసి ముగించిన సాధువుతో, ''మనం దేనిని పొందేందుకు ఆశించాలి?''అని ఓ యువకుడు ప్రశ్నించాడు. సాధువు ఆ యువకునివైపు ఎగాదిగా చూసి, ''నువ్వు రహదారిలో వెళ్తున్నావు. అందమైన ఓ యువతి నీకు ఎదురుగా వస్తోంది. ఏం చేస్తావు?''అని ప్రశ్నించాడు. అందుకు ఆ యువకుడు, ''ఆమెను చూస్తాను. నేను మాత్రమే కాదు, ఎంతోమంది ఆ విధంగానే చూస్తారు''అని బదులిచ్చాడు. ''సరే, ఆశగా చూసిన ఆ యువతి వదనం, నీ మనస్సులో ఎంతసేపు గుర్తు ఉంటుంది?'' అంటూ ఆ సాధువు అడిగాడు. ''ఆ తర్వాత ఇంకొక అందమైన యువతిని చూసేంతవరకు గుర్తుండొచ్చు''అని బదులిచ్చాడు యువకుడు.

''సరే, ఇంకొక విషయాన్ని చెబుతున్నాను. ప్రక్కనున్న నగరంలో ఉన్న ఒకతనికి ప్రసాదాన్ని తీసుకెళ్ళి ఇవ్వమని నేను, నిన్ను పంపిస్తున్నాను. నువ్వు వెళుతున్నావు. అక్కడకు వెళ్ళిన తరువాత సదరు వ్యక్తి ఆ నగరంలోనే గొప్ప ఐశ్వర్యవంతుడనే విషయం నీకు తెలుస్తోంది. నువ్వు, కాపలాదారుని దగ్గర విషయాన్ని చెప్పగానే, ఆ ఐశ్వర్యవంతుడే నేరుగా వచ్చి, నిన్ను సాదరంగా ఆహ్వానిస్తున్నాడు. ప్రేమాభిమానాలతో నీకు స్వాగత వచనాలను పలికి, నీ యోగక్షేమాలను విచారిస్తూ, ఆప్యాయతానురాగాలతో భోజనం వడ్డించి, నీతో తినిపిస్తున్నాడు. నిన్ను బస్టాండ్‌లో వదలి రమ్మంటూ తన కారుడ్రైవర్‌ను పురమాయించి, నిన్ను కారులోనే బస్టాండువరకు విడిచిపెడుతున్నాడు. అతడిని ఎంత కాలంపాటు నీ జ్ఞాపకాలలో ఉంచుకుంటావు?''అని ప్రశ్నించాడు ఆ సాధువు. అందుకు ఆ యువకుడు, ''జీవితాంతం గుర్తు ఉంచుకుంటాను''అంటూ బదులిచ్చాడు.

సాధువు అతనికి మాత్రమే కాదు, అక్కడకు వచ్చిన వారందరికీ చెప్పాడు...''మంచి అందానికంటే మంచి పద్ధతులను ఆశించండి. ఆ ఆశ పవిత్రమైనది!''

మీ ఇంటికే రావలెనా? రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.


**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net


చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :
ఫోన్ :
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137


**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**



## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా : రూ. ~~200~~ రూ.125 మాత్రమే.
రెండు సంవత్సరాల చందా : రూ. ~~380~~ రూ.250 మాత్రమే.



## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు


(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా : రూ. ~~200~~ రూ.125 మాత్రమే.
రెండు సంవత్సరాల చందా : రూ. ~~380~~ రూ.250 మాత్రమే.

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**




Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 & Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL





SUKRA® SUPER FINE COTTON VESTS | RISE-UP® Premium Banians | ROMEX® BANIANS | BRIEF | TRUNKS | COMPACT® PREMIUM COTTON RIB VESTS | Breeze® Eye Let Vests | WinStripe® STRIPED BANIANS | ARCHERY® Gym Vest | ACOSTE® BANIANS | BRIEF | TRUNKS

suriya® RICH COTTON BRIEF | udaya® RICH COTTON BRIEF | minar® FINE COTTON BRIEF | merc® MERCERISED BRIEF | target® FINE TRUNKS | softex® FINE TRUNKS | imaxs® RIB TRUNKS | ARROW® RIB TRUNKS | VINTRACK® FINE TRUNKS

Available @ Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-07-2024. Posted at Tirupur BPC on 5th of every month.

